01-08-2025, శుక్రవారం
TELTEL/2016/69862
# జనం పవర్
తెలుగు దినపత్రిక
JANAM POWER
సంపుటి: 10 | సంచిక:65 | వెల:05




EDITOR:
BANDARI MARUTHI




# బీజేపీ ఉక్కిరిబిక్కిరి

**బీసీ బిల్లు విషయంలో కన్ఫ్యూజన్**
**మోదం తెలిపితే రిజర్వేషన్ క్రెడిట్ కాంగ్రెస్ పార్టీకి..**
**బిల్లు ఆమోదం పొందకపోతే బీజేపీపై విమర్శలు**
**ఇప్పటికే ఓసీకి రాష్ట్ర అధ్యక్ష పదవి..**
**బీసీ రిజర్వేషన్లపై బీజేపీ వ్యతిరేక ప్రచారం**
**ముస్లింలకు మేలు జరుగుతున్నదంటూ ఆరోపణలు**
**బీసీ సమాజంలో బీజేపీ పట్ల వ్యతిరేకత**
**కాంగ్రెస్ పార్టీ నిరసనలతో కాషాయం అయోమయం**

**జనం పవర్, హైదరాబాద్ :**
తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపినప్పటికీ, కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదించకపోవడంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఢిల్లీ స్థాయిలో ఉద్యమం చేపట్టడానికి సిద్ధమవుతుండగా, బీజేపీ మాత్రం ఈ ఆరోపణలను తిప్పికొడుతూ, కాంగ్రెస్ చేస్తున్నది రాజకీయ కుట్ర అని విమర్శిస్తోంది. ఈ అంశం బీసీ సమాజంలో తీవ్ర వ్యతిరేకతను రేకెత్తించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

**బీసీ రిజర్వేషన్ బిల్లు: నేపథ్యం**
తెలంగాణ అసెంబ్లీ 2025 మార్చిలో రెండు కీలక బిల్లులను ఆమోదించింది: తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల (విద్యా సంస్థలలో సీట్ల రిజర్వేషన్ మరియు రాష్ట్ర సర్వీసులలో నియామకాల కోసం రిజర్వేషన్) బిల్లు, 2025 మరియు తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ (గ్రామీణ మరియు పట్టణ స్థానిక సంస్థలలో సీట్ల రిజర్వేషన్) బిల్లు, 2025. ఈ బిల్లులు బీసీలకు 42 శాతం

..మిగతా 2లో



## సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం
**ఉప ఎన్నికలకు సిద్ధమవుదాం**
**పార్టీ ఫిరాయింపుల తీర్పుపై కేటీఆర్ స్పందన**

**జనం పవర్, హైదరాబాద్ :**
పార్టీ ఫిరాయింపుల అంశానికి సంబంధించి భారత సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను దురుద్దేశపూర్వకంగా దెబ్బతీయాలన్న ప్రయత్నాలను అడ్డుకున్నందుకు న్యాయమూర్తికి ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలంగాణ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. తన పంచన్యాయ్ లో

..మిగతా 2లో



2

## భారత్ .. రష్యాతో వ్యాపార సంబంధాలు పెట్టుకున్నా పట్టించుకోం






## ట్రంప్ ఎఫెక్ట్ ..
**భారీ నష్టాల్లో దేశీయ మార్కెట్**
**535 పాయింట్ల నష్టంతో 80,946 వద్ద సెన్సెక్స్**
**157 పాయింట్లు క్షీణించిన నిఫ్టీ 24,696 వద్ద ట్రేడ్**

**జనం పవర్, హైదరాబాద్ :**
దేశీయ మార్కెట్లు గురువారం భారీ నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాల నడుమ మన సూచీలు నష్టాల బాట పట్టాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎఫెక్ట్‌కు రెండు రోజుల లాభాలు ఆవిరవుతున్నాయి. ఉదయం 9.30 గంటల సమయంలో సెన్సెక్స్ 535 పాయింట్ల నష్టంతో 80,946 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 157 పాయింట్లు క్షీణించి 24,696 వద్ద ఉంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 87.66 వద్ద కదలాడుతోంది.

..మిగతా 3లో



## చైనా అభివృద్ధి సూత్రం ఏమిటి?
**భారత్ ఆ స్థాయిలో ఎందుకు అభివృద్ధి చెందడం లేదు?**
**మన దేశ అభివృద్ధికి అనేక అడ్డంకులు**
**నైపుణ్యం ఉన్న మానవ వనరుల అభివృద్ధి ఓ కారణమే..**

**జనం పవర్, హైదరాబాద్ :**
గత నాలుగు దశాబ్దాలుగా చైనా ఆర్థిక, సాంకేతిక, రక్షణ రంగాలలో అభూతపూర్వమైన అభివృద్ధిని సాధించింది. ఒకప్పుడు

..మిగతా 2లో

## కోలీవుడ్ నటుడు అరెస్ట్
**రూ. 1000 కోట్లు రుణం ఇప్పిస్తానంటూ మోసం**



2

## వరదల్లో కొట్టుకుపోయిన బంగారం
**గోల్డ్ కోసం ఎగబడ్డ జనం**
**చైనాలోని షాంగ్జీ ప్రావిన్స్ లో ఘటన**



2



Contact: 96181 81112



# సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం

- ఉప ఎన్నికలకు సిద్ధమవుదాం
- పార్టీ ఫిరాయింపుల తీర్పుపై కేటీఆర్ స్పందన

(మొదటి పేజీ తరువాయి)

బలమైన వ్యతిరేక ద్రోహ చట్టాల అవసరాన్ని, పార్టీ మారితే స్వయంచాలకంగా రద్దు కావాలని చెప్పిన రాహుల్ గాంధీ ఇప్పుడు ఈ తీర్పును స్వాగతించాలి అని కేటీఆర్ సవాల్ విసిరారు. "మీరు చెప్పిన మాటల వెనుక నిలబడగలరా గాంధీ?" అని ప్రశ్నించారు. అలాగే, స్పీకర్ పదవిని ఉపయోగించి రాజ్యాంగాన్ని అవమానపరచవద్దని కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు. 10 మంది ఎమ్మెల్యేలు అక్రమంగా కాంగ్రెస్‌లో చేరి, ప్రతీ రోజు కాంగ్రెస్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తమ లీగల్ టీమ్స్, బీఆర్ఎస్ నాయకులు కష్టకాలంలో తమకు అండగా నిలిచారన్నారు. ఈ తీర్పు ప్రకారం తమకు 3 నెలల సమయం ఉందని, 10 నియోజకవర్గాల ఉప ఎన్నికలకు సిద్ధమవుదామంటూ కేటీఆర్ పిలుపునిచ్చారు.

# కోలీవుడ్ నటుడు అరెస్ట్

- రూ. 1000 కోట్లు రుణం ఇప్పిస్తానంటూ మోసం

**జనం పవర్, హైదరాబాద్ :**

కోలీవుడ్ నటుడు ఎస్.శ్రీనివాసన్‌ను ఢిల్లీ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. రూ.1000 కోట్లు రుణం ఇప్పిస్తానంటూ ఓ సంస్థ నుంచి ఆయన రూ.5 కోట్లు తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. నటుడు శ్రీనివాసన్ తనకు తాను పవర్‌స్టార్ అని ప్రకటించుకున్నారు. దీంతో ఆయనను కోలీవుడ్‌లో కొందరు అభిమానులు ఇదే పేరుతో పిలుస్తుంటారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. 2018లో శ్రీనివాసన్ ఓ సంస్థకు రూ.1000 కోట్లు రుణం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. దానికోసం వారి వద్ద నుంచి ముందుగా రూ.5 కోట్లు తీసుకున్నారు. రుణం రాకపోతే ఈ మొత్తాన్ని 30 రోజుల్లో తిరిగి ఇస్తానని చెప్పారు. ఈ డబ్బును సినిమా నిర్మాణం కోసం వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించుకున్నారు. రుణం రాకపోవడంతో ఆ సంస్థ యాజమాన్యం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. దీంతో ఢిల్లీ పోలీసులు చెన్నైలో శ్రీనివాసన్‌ను అరెస్ట్ చేశారు.

**నేనేంటో నాకు తెలుసు.. క్యాస్టింగ్‌కౌచ్ ఆరోపణలపై విజయ్ సేతుపతి**

2010లో ఇండస్ట్రీలోకి వచ్చిన శ్రీనివాసన్ పలు తమిళ చిత్రాల్లో నటించారు. 2011లో 'లథిక' అనే సినిమాలో హీరోగా నటించారు. ఇది ఆదరణ సొంతం చేసుకోవడంతో వరుసగా అవకాశాలు వచ్చాయి. ఇప్పటివరకు 60కు పైగా సినిమాల్లో నటించారు. నటుడుగా అలరిస్తూనే పలు సినిమాల్లో కమెడియన్‌గా కనిపించారు. మరికొన్నింటికి నిర్మాతగానూ వ్యవహరించారు. ఒకవైపు సినిమాల్లో నటిస్తూనే చెన్నైలో ఓ ఫైనాన్స్ సంస్థను స్థాపించారు. ఆ సంస్థ పేరుతోనే ఈ మోసానికి పాల్పడ్డారు.

# 40 ఏళ్ల వ్యక్తితో బాలికకు వివాహం

- రంగారెడ్డి జిల్లాలో ఘటన
- నలుగురి అరెస్ట్


**జనం పవర్, హైదరాబాద్ :**



రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలో ఓ బాల్యవివాహం వెలుగులోకి వచ్చింది. భర్త మృతి చెందడంతో కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న ఓ మహిళ తన 13 ఏళ్ల కూతురిని 40 ఏళ్ల శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తికి వివాహం చేయించింది. మధ్యవర్తి సూచనతో ఈ వివాహం మే 28న జరిగింది. అప్పటి నుంచి బాలిక తల్లితోనే ఉంటోంది. దీంతో పెళ్లి జరిగిన విషయం ఎవరికీ తెలియదు. ఇటీవల అత్త వారింటికి పంపేందుకు బాలికను ఒత్తిడి చేయడంతో విషయం బయటపడింది. ఎనిమిదో తరగతి చదువుతున్న సదరు బాలిక ఈ పెళ్లి ఇష్టం లేకపోవడంతో తన బాధను స్కూల్ ప్రిన్సిపాల్‌కి చెప్పింది. తనకు ఇంకా చదువుకోవాలని ఉందని తెలిపింది. వెంటనే ప్రిన్సిపాల్ సమాచారం ఇవ్వడంతో తహసీల్దార్, పోలీసులు రంగంలోకి దిగారు. బాలిక ఫిర్యాదు మేరకు ఆమె తల్లి స్రవంతి, వరుడు శ్రీనివాస్ గౌడ్, వివాహం కుదిర్చిన మధ్యవర్తి పెంటయ్య, పెళ్లి జరిపించిన పూజారి ఆంజనేయులు పై బాల్యవివాహ నియంత్రణ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ప్రస్తుతం బాలికను సఖి కేంద్రానికి తరలించారు. ఈ ఘటనపై జిల్లా ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతుండగా, అధికారుల తక్షణ స్పందనపై అభినందనలు వ్యక్తమవుతున్నాయి.

# మహబూబ్‌నగర్‌లో బాలికపై మైనర్ల గ్యాంగ్ రేప్

**జనం పవర్, హైదరాబాద్ :**




మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో దారుణ ఘటన చోటు చేసుకుంది. తొమ్మిదేళ్ల చిన్నారిపై ఐదుగురు మైనర్ బాలురు గ్యాంగ్ రేప్‌కు పాల్పడినట్లు ఫిర్యాదు రావడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక దంపతులు కొడుకు, ఇద్దరు కూతుర్లతో కలిసి జడ్చర్లలోని ఒక కాలనీలో నివసిస్తున్నారు. మూడు రోజుల క్రితం బాలిక తండ్రి పని నిమిత్తం బయటకు వెళ్లగా, తల్లి పెద్ద కూతురిని అనారోగ్యం కారణంగా ఆసుపత్రికి తీసుకెళ్లింది. ఆ సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న 9 ఏళ్ల చిన్నారిపై 4వ, 5వ తరగతి చదువుతున్న నలుగురు బాలురు, ఇంటర్ చదువుతున్న ఒక బంధువు (16) కలిసి లైంగిక దాడికి పాల్పడ్డారు. గత మూడు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారిని బుధవారం ఆసుపత్రికి తీసుకెళ్లిన తల్లిదండ్రులకు వైద్యులు బాలికపై సామూహిక అత్యాచారం జరిగిందని నిర్ధారించారు. దీంతో బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై స్పందించిన పోలీసులు, ఐదుగురు మైనర్లపై పోక్సో చట్టం కింద గ్యాంగ్ రేప్ కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సంఘటన జడ్చర్లలో కలకలం రేపగా, స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారిపై జరిగిన ఈ దారుణానికి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# బీజేపీ ఉక్కిరిబిక్కిరి

- బీసీ బిల్లు విషయంలో కన్ఫ్యూజన్
- ఆమోదం తెలిపితే రిజర్వేషన్ క్రెడిట్ కాంగ్రెస్ పార్టీకి..
- బిల్లు ఆమోదం పొందకపోతే బీజేపీపై విమర్శలు
- ఇప్పటికే ఓసీకి రాష్ట్ర అధ్యక్ష పదవి..
- బీసీ రిజర్వేషన్లపై బీజేపీ వ్యతిరేక ప్రచారం
- ముస్లింలకు మేలు జరుగుతున్నదంటూ ఆరోపణలు
- బీసీ సమాజంలో బీజేపీ పట్ల వ్యతిరేకత
- కాంగ్రెస్ పార్టీ నిరసనలతో కాషాయం అయోమయం

(మొదటి పేజీ తరువాయి)




రిజర్వేషన్‌ను స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్య, ఉద్యోగాల్లో అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ బిల్లులు రాష్ట్రపతి ఆమోదం కోసం పంపబడ్డాయి, కానీ ఇప్పటివరకు ఆమోదం లభించలేదు. ఈ బిల్లులు ఆమోదించబడకపోవడంతో, తెలంగాణ హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ 30, 2025 నాటికి నిర్వహించాలని ఆదేశించడంతో, రాష్ట్ర ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. ఈ ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం కోసం పంపబడింది, కానీ ఇది కూడా స్తంభనలో ఉంది.

**కాంగ్రెస్ ఆరోపణలు: బీజేపీపై దాడి**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, బీజేపీ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో మద్దతు ఇచ్చి, పార్లమెంటులో వ్యతిరేకిస్తోందని ఆరోపించారు. "బీజేపీ నాయకులు తెలంగాణలో ఒక మాట, ఢిల్లీలో మరొక మాట మాట్లాడుతున్నారు. ఇది వారి ద్వంద్వ వైఖరిని సూచిస్తుంది," అని ఆయన విమర్శించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ఈ బిల్లులను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చడం "అసాధ్యం" అని చెప్పడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది.

కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో ఆగస్టు 57 తేదీల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం కోసం ఒత్తిడి తీసుకురావడానికి శాసనసభ్యులు, మంత్రులతో శిబిరం వేయనున్నారు. ఈ పోరాటంలో ఇతర ప్రతిపక్ష పార్టీల మద్దతును కూడా కోరనున్నారు. "మేము బీసీలకు న్యాయం చేయాలనుకున్నాము, కానీ బీజేపీ అడ్డుకుంటోంది," అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు.

**బీజేపీ సమాధానం: కాంగ్రెస్‌పై ప్రతి ఆరోపణలు**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, కాంగ్రెస్ రాజకీయ లబ్ధి కోసం బీసీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. "కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్‌ను చట్టవిరుద్ధంగా జారీ చేసింది. ఇది రాజ్యాంగ విరుద్ధం, ఎందుకంటే రాష్ట్రపతి ఆమోదం కోసం బిల్లు పెండింగ్‌లో ఉంది," అని ఆయన పేర్కొన్నారు. బీజేపీ ఎంపీ కె. లక్ష్మణ్, కాంగ్రెస్ ఈ ఆర్డినెన్స్‌ను ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు. బీజేపీ నాయకులు, 42 శాతం బీసీ రిజర్వేషన్‌లో 10 శాతం ముస్లిం కోటాను చేర్చడాన్ని వ్యతిరేకిస్తున్నారు. "మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధం. ఇది బీసీలకు న్యాయం చేయదు," అని రామచందర్ రావు అన్నారు. బీజేపీ, తాము బీసీలకు మద్దతు ఇస్తున్నామని, కానీ కాంగ్రెస్ ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకుంటోందని వాదిస్తోంది.

**బీఆర్ఎస్ దృక్కోణం: రెండు పార్టీలపై విమర్శలు**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కూడా ఈ అంశంలో కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలను విమర్శిస్తోంది. బీఆర్ఎస్ నాయకుడు బి. వినోద్ కుమార్, "కాంగ్రెస్, బీజేపీ రెండూ బీసీలను మోసం చేస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ బిల్లులను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చడానికి రెండు పార్టీలూ నిజాయితీగా ప్రయత్నించడం లేదు," అని ఆరోపించారు. బీఆర్ఎస్ ఆగస్టు 8న కరీంనగర్‌లో భారీ బీసీ ర్యాలీ నిర్వహించి, రాష్ట్రపతిని కలిసి ఈ బిల్లుల ఆమోదం కోసం ఒత్తిడి తెస్తామని ప్రకటించింది.

**బీసీ సమాజంలో వ్యతిరేకత: రాజకీయ పరిణామాలు**

తెలంగాణలో బీసీలు జనాభాలో 56.33 శాతం ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (SEEEPC) సర్వే వెల్లడించింది. ఈ నేపథ్యంలో, బీసీ రిజర్వేషన్ల అంశం రాజకీయంగా సున్నితమైన అంశంగా మారింది. బిల్లు ఆమోదం పొందితే, కాంగ్రెస్‌కు రాజకీయ లబ్ధి చేకూరే అవకాశం ఉంది. అదే సమయంలో, బిల్లు ఆమోదం పొందకపోతే, బీసీ ఓటర్ల నుంచి బీజేపీపై తీవ్ర వ్యతిరేకత రావచ్చని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

కాంగ్రెస్ నాయకులు ఈ అంశాన్ని రాజకీయంగా వినియోగించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. "బీసీలకు న్యాయం చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము. బీజేపీ ఈ బిల్లును అడ్డుకోవడం వల్ల బీసీ సమాజం బీజేపీని శిక్షిస్తుంది," అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

**రాజకీయ విశ్లేషణ: ఎవరికి లాభం?**

ఈ అంశంలో మూడు ప్రధాన రాజకీయ పార్టీలు——కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్—— తమదైన వాదనలతో రంగంలోకి దిగాయి. కాంగ్రెస్, బీసీ రిజర్వేషన్లను అమలు చేయడానికి తాము చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, బీజేపీ అడ్డుకుంటోందని వాదిస్తోంది. బీజేపీ మాత్రం, ఈ బిల్లులో ముస్లిం కోటా చేరికను వ్యతిరేకిస్తూ, తాము రాజ్యాంగ సమస్యలను లేవనెత్తుతున్నామని చెబుతోంది. బీఆర్ఎస్ రెండు పార్టీలను విమర్శిస్తూ, బీసీలకు న్యాయం చేయడంలో రెండూ విఫలమయ్యాయని ఆరోపిస్తోంది.

రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ అంశం స్థానిక సంస్థల ఎన్నికలపై గణనీయమైన ప్రభావం చూపనుంది. బీసీ ఓటర్లు, రిజర్వేషన్ బిల్లు ఆమోదం కాకపోతే, బీజేపీపై వ్యతిరేకతను ప్రదర్శించే అవకాశం ఉంది. అదే సమయంలో, కాంగ్రెస్ ఈ అంశాన్ని రాజకీయంగా వినియోగించుకుని, బీసీ ఓటు బ్యాంకును బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తుంది.


**బీజేపీ వ్యూహం ఏమిటో ..**

బీసీ రిజర్వేషన్ల అంశం తెలంగాణ రాజకీయాల్లో కీలకమైన మలుపును తీసుకురానుంది. బిల్లు ఆమోదం పొందితే, కాంగ్రెస్‌కు రాజకీయ లబ్ధి చేకూరుతుంది. ఒకవేళ ఆమోదం పొందకపోతే, బీజేపీపై బీసీ సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది. ఈ పరిస్థితిలో బీజేపీ ఎలాంటి వ్యూహంతో ముందుకు వెళ్తుందనేది ఆసక్తికరంగా ఉంది. ఢిల్లీలో కాంగ్రెస్ ఉద్యమం, బీఆర్ఎస్ ర్యాలీలు ఈ అంశాన్ని మరింత ఉద్ధృతం చేయనున్నాయి. ఈ రాజకీయ రగడలో బీసీ సమాజానికి న్యాయం జరుగుతుందా లేక రాజకీయ లబ్ధి కోసం ఈ అంశం ఉపయోగపడుతుందా అనేది కాలమే నిర్ణయిస్తుంది.

# భారత్ .. రష్యాతో వ్యాపార సంబంధాలు పెట్టుకున్నాపట్టించుకోం

**జనం పవర్, హైదరాబాద్ :**

భారత దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేయడమే అందుకు కారణమని కూడా తెలిపారు. తాజాగా రష్యా, భారత్‌లను ఉద్దేశిస్తూ ఆయన మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు.



గురువారం ట్రూత్ సోషల్‌లో ఆయన ఓ పోస్టు పెట్టారు. రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తనకు సంబంధం లేదన్నారు. వారి ఆర్థికవ్యవస్థను మరింత పతనం చేసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. న్యూఢిల్లీతో చాలా తక్కువ వ్యాపారం చేస్తున్నామన్నారు. ఎందుకంటే భారత్ అత్యధికంగా సుంకాలు విధిస్తుందని ఆరోపించారు. ఈసందర్భంగా రష్యా, యూఎస్‌లు కలిసి ఎలాంటి వ్యాపారం చేయట్లేదని ట్రంప్ స్పష్టంచేశారు. అనంతరం ఆ దేశ మాజీ అధ్యక్షుడు దిమిత్రి మద్వెదేవ్‌పై విరుచుకుపడ్డారు. తమతో వాషింగ్టన్ గేమ్ ఆడుతుందని, అది యుద్ధానికి దారితీయొచ్చని దిమిత్రి హెచ్చరించడంపై ట్రంప్ స్పందిస్తూ.. ఆయన ఇంకా అధ్యక్షుడిననే అనుకుంటున్నారని విమర్శించారు. ఆయన ప్రమాదకరంగా ప్రవర్తిస్తున్నారని హెచ్చరించారు.

**భారత్‌కు పాక్ చమురు విక్రయించొచ్చు.. ట్రంప్ కీలక వ్యాఖ్యలు**

రష్యాతో వ్యాపారాన్ని కొనసాగిస్తే భారీగా సుంకాలు విధిస్తామని భారత్‌తో సహా పలు దేశాలను ఇటీవల పలుమార్లు అమెరికా హెచ్చరిస్తూ వచ్చింది. ఈక్రమంలో ఇదే కారణాన్ని చూపుతూ.. భారత దిగుమతులపై 25శాతం సుంకంతో పాటు, పెనాల్టీలు కూడా విధించారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో న్యూఢిల్లీ ఒకటని ఆరోపించారు. ఆగస్టు 1 నుంచి ఈ నిర్ణయం అమలులోకి వస్తుందన్నారు. రష్యా నుంచి దిగుమతుల కారణంగా యూఎస్ పెనాల్టీలకు గురైన తొలి దేశం భారత్. ఈ సుంకాలపై భారత్ స్పందిస్తూ.. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

# వరదల్లో కొట్టుకుపోయిన బంగారం

- గోల్డ్ కోసం ఎగబడ్డ జనం
- చైనాలోని షాంగ్జీ ప్రావిన్స్ లో ఘటన

**జనం పవర్, హైదరాబాద్ :**

చైనాలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో చాలాచోట్ల మెరుపు వరదలు సంభవించాయి. షాంగ్జీ ప్రావిన్స్‌లో వరదల కారణంగా ఓ నగల దుకాణంలో నుంచి బంగారం, వెండి ఆభరణాలు కొట్టుకుపోయాయి. దీంతో వాటిని వెతికేందుకు వీధుల్లో స్థానికులు పోటీపడ్డారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. షాంగ్జి ప్రావిన్స్‌లోని వుచి కౌంటీలో జులై 25న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ప్రాంతం సముద్రతీరానికి సమీపంలో ఉంటుంది. ఇక్కడ స్థానికంగా ఉన్న లావోఫెంగ్జియాంగ్ ఆభరణాల దుకాణాన్ని ఎప్పటిలాగే ఉదయం సిబ్బంది తెరిచారు.





అప్పటికే భారీ వర్షాలతో ఆ ప్రాంతమంతా జలమయమైంది. చూస్తుండగానే వరద నీరు దుకాణంలోకి చొచ్చుకొచ్చింది. వరద ఉద్ధృతి పెరగడంతో కళ్లముందే దుకాణంలోని నగలు, సేఫ్ బాక్స్ కొట్టుకుపోయాయి. కొట్టుకుపోయిన వాటిల్లో బంగారు హారాలు, గాజులు, ఉంగరాలు, చెవిదుద్దులు, వజ్రపు ఉంగరాలు, వెండి ఆభరణాలు ఉన్నట్లు దుకాణ యజమాని తెలిపారు. సేఫ్ బాక్సులో రీసైకిల్ చేసిన బంగారంతో పాటు భారీగా నగదు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. దాదాపు 20 కిలోల బంగారం, నగదు గల్లంతైనట్లు తెలిపారు. వీటి విలువ 10 మిలియన్ యువాన్లు (అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.12కోట్ల పైమాటే) ఉంటుందని వెల్లడించారు. బంగారం కొట్టుకుపోయిన విషయం తెలియగానే స్థానికులు పెద్దఎత్తున వీధుల్లోకి చేరి బంగారం కోసం వెతకడం ప్రారంభించారు. కొందరు స్వచ్ఛందంగా తమకు దొరికిన ఆభరణాలను వెనక్కి ఇచ్చేశారని దుకాణ యజమాని తెలిపారు. ఇప్పటివరకు కేజీ బంగారం తమ వద్దకు చేరిందన్నారు. రోజులు గడుస్తున్నా మిగతా బంగారం కోసం స్థానికులు వెతుకుతూనే ఉన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.



## ట్రంప్ ఎఫెక్ట్ .. భారీ నష్టాల్లో దేశీయ మార్కెట్

- **535 పాయింట్ల నష్టంతో 80,946 వద్ద సెన్సెక్స్**
- **157 పాయింట్లు క్షీణించిన నిఫ్టీ 24,696 వద్ద ట్రేడ్**

**ఏ షేర్లు ఎలా..?**

**(మొదటి పేజీ తరువాయి)**

నిఫ్టీ సూచీలో జియో ఫైనాన్షియల్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, హెచ్‌యూఎల్ షేర్లు రాణిస్తున్నాయి. రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, బజాజ్ ఫైనాన్స్, కోల్ ఇండియా స్టాక్స్ నష్టాల్లో ఉన్నాయి. నిన్న అమెరికా మార్కెట్లు మిశ్రమంగా ట్రేడింగ్‌ను ముగించగా.. నేడు ఆసియా మార్కెట్లు అదే బాటలో పయనిస్తుంటాయి. మార్కెట్ అస్థిరతను కొలిచే విక్స్ సూచిక 3.13 శాతం నష్టాల్లో కొనసాగుతోంది. అమెరికా సుంకాల ప్రకటన, ఆంక్షలు ఇందుకు దోహదం చేస్తున్నాయి. భారత్ నుంచి తమ దేశంలోకి వచ్చే ఉత్పత్తులపై ఆగస్టు 1 నుంచి 25% టారిఫ్‌తో పాటు అదనపు పెనాల్టీ విధించాలని అమెరికా (USA) అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయించడం వల్ల మన ఆర్థికవ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆర్థికవేత్తలు అంటున్నారు. మన చమురు కంపెనీలపై అగ్రరాజ్యం ఆంక్షలు విధించింది. ఇరాన్ నుంచి పెట్రోలియం ఉత్పత్తులను కొనుగోలు, మార్కెటింగ్ చేస్తున్నారన్న అభియోగాలపై ప్రపంచవ్యాప్తంగా 20 సంస్థలపై వాషింగ్టన్ చర్యలు చేపట్టింది. ఇందులో భారత్‌కు చెందిన ఆరు కంపెనీలు ఉన్నాయి.



## ఎర్రవల్లిలోని నివాసంలో పార్టీ నేతలతో కేసీఆర్ సమావేశం

**జనం పవర్, హైదరాబాద్ :**

ఎర్రవల్లిలోని నివాసంలో పార్టీ నేతలతో భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ (KCR) సమావేశమయ్యారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డితో పాటు పలువురు నేతలు భేటీకి హాజరయ్యారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై 3 నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో.. ఈ అంశంపై నేతల మధ్య చర్చ జరిగినట్టు సమాచారం.



## సిగాచీ పరిశ్రమ ఘటన..

### తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

**జనం పవర్, హైదరాబాద్ :**

సిగాచీ పరిశ్రమలో పేలుడు ఘటనపై హైకోర్టులో పిల్ దాఖలైంది. కె.బాబురావు అనే వ్యక్తి ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. సిగాచీ యాజమాన్యం సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్లే పేలుడు జరిగిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ ఘటనలో 54 మంది మృతి చెందగా.. 28 మంది గాయపడ్డారని, 8 మంది ఆచూకీ ఇంకా లభించలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది వసుదా నాగరాజు హైకోర్టుకు తెలిపారు. ''ఇప్పటి వరకు మృతుల ఆచూకీ లేని వాళ్ల కుటుంబాలకు, గాయపడిన వారికి ప్రకటించిన పరిహారం చెల్లించలేదు. పరిశ్రమ యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పరిశ్రమలో పేలుడుకు గల కారణాలపై ఏర్పాటు చేసిన కమిటీ నివేదికను బయటపెట్టాలి. భానూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఈ కేసును ప్రత్యేక దర్యాప్తు బృందంతో దర్యాప్తు చేయించాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పరిశ్రమలపై అన్ని భద్రతా చర్యలు ఉండేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలి'' అని పిటిషనర్ తరఫు న్యాయవాది తన వాదనలు వినిపించారు. అనంతరం ఈ పిటిషన్‌పై మూడు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు నోటీసులు జారీ చేసింది.

# చైనా అభివృద్ధి సూత్రం ఏమిటి?

- **భారత్ ఆ స్థాయిలో ఎందుకు**
- **అభివృద్ధి చెందడం లేదు?**
- **మన దేశ అభివృద్ధికి అనేక అడ్డంకులు**
- **నైపుణ్యం ఉన్న మానవ వనరుల అభివృద్ధి ఓ కారణమే..**

**(మొదటి పేజీ తరువాయి)**

వెనుకబడిన ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనా, నేడు ప్రపంచంలోని రెండవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించింది. తయారీ, సాఫ్ట్‌వేర్, రక్షణ రంగాలలో చైనా సాధించిన పురోగతి, దాని వ్యూహాత్మక దృష్టి, ప్రభుత్వ విధానాలు, సామాజిక క్రమశిక్షణల కలయిక ఫలితమని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, భారతదేశం ఇటువంటి అభివృద్ధిని సాధించలేకపోవడానికి కారణాలు ఏమిటి? ఈ కథనం చైనా అభివృద్ధి వెనుక ఉన్న కారణాలను, దాని వ్యూహాలను, రంగాల వారీగా పురోగతిని, భారత్‌తో పోల్చిన అంతరాలను ఈ కథనం లో ఇక్కడ తెలుసుకుందాం .

**చైనా అభివృద్ధికి కారణాలు**

**1. ప్రభుత్వ నాయకత్వం మరియు దీర్ఘకాలిక విధానాలు**

చైనా కమ్యూనిస్ట్ పార్టీ (CCP) నాయకత్వంలో దీర్ఘకాలిక ఆర్థిక విధానాలు దేశ అభివృద్ధికి పునాదిగా నిలిచాయి. 1978లో డెంగ్ జియాపింగ్ ప్రవేశపెట్టిన "సంస్కరణ మరియు తెరవడం" (Reform and OpeningUp) విధానం ద్వారా చైనా సోషలిస్ట్ ఆర్థిక వ్యవస్థ నుండి మార్కెట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు మారింది. ఈ విధానం విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, ఎగుమతి ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, స్పెషల్ ఎకనామిక్ జోన్స్ (SEZs) ఏర్పాటు చేయడం వంటి కీలక అంశాలను కలిగి ఉంది.

స్పెషల్ ఎకనామిక్ జోన్స్ (SEZs): షెన్‌జెన్, షాంఘై వంటి నగరాలను SEZsగా మార్చడం ద్వారా విదేశీ సంస్థలకు పన్ను రాయితీలు, సులభతరమైన నిబంధనలు అందించబడ్డాయి.

ప్రభుత్వ పెట్టుబడులు: రవాణా, ఇంధనం, సాంకేతికత వంటి మౌలిక సదుపాయాలపై భారీగా పెట్టుబడులు పెట్టడం ద్వారా చైనా తన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసింది.



**2. తయారీ రంగం: ప్రపంచ ఫ్యాక్టరీ**

చైనా తయారీ రంగం అభివృద్ధికి ప్రధాన కారణం తక్కువ ధరలో ఉత్పత్తి, సమర్థవంతమైన సరఫరా గొలుసు (Supply Chain), పెద్ద ఎత్తున కార్మిక శక్తి లభ్యత. చైనా "ప్రపంచ ఫ్యాక్టరీ"గా మారడానికి దోహదపడిన కీలక అంశాలు:

తక్కువ ధరలో కార్మిక శక్తి: 19802000 దశకాలలో చైనా గ్రామీణ ప్రాంతాల నుండి నగరాలకు వలస వచ్చిన కార్మికులు తక్కువ వేతనాలకు పనిచేశారు.

స్కేల్ ఆఫ్ ఎకానమీ: పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయడం వల్ల ఉత్పత్తి ఖర్చులు తగ్గాయి.

సరఫరా గొలుసు ఏకీకరణ: చైనా తన సరఫరా గొలుసును సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచింది.

**3. సాఫ్ట్‌వేర్ రంగం: ఆవిష్కరణల హబ్**

చైనా సాఫ్ట్‌వేర్ రంగం గత రెండు దశాబ్దాలుగా వేగంగా వృద్ధి చెందింది. టెన్సెంట్, అలీబాబా, బైట్‌డాన్స్ వంటి సంస్థలు ప్రపంచ స్థాయిలో సాంకేతిక దిగ్గజాలుగా ఎదిగాయి.

ప్రభుత్వ మద్దతు: చైనా ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి రంగాలలో భారీగా పెట్టుబడులు పెట్టింది.

స్థానిక మార్కెట్ పరిమాణం: 1.4 బిలియన్ల జనాభాతో చైనా సాఫ్ట్‌వేర్ సంస్థలకు భారీ స్థానిక మార్కెట్ అందుబాటులో ఉంది.

ఆవిష్కరణలు: వీచాట్, అలీపే వంటి సూపర్ యాప్‌లు చైనా సాంకేతిక ఆవిష్కరణలకు ఉదాహరణ.

**4. రక్షణ రంగం: సైనిక ఆధునికీకరణ**

చైనా రక్షణ రంగంలో అభివృద్ధి కూడా గణనీయమైనది. ఆధునిక యుద్ధనౌకలు, యుద్ధవిమానాలు, హైపర్‌సోనిక్ క్షిపణులు వంటివి చైనా సైనిక శక్తిని పెంచాయి.

సైనిక బడ్జెట్: చైనా తన జీడీపీలో గణనీయమైన భాగాన్ని రక్షణ రంగంలో పెట్టుబడి పెడుతోంది.

స్వదేశీ సాంకేతికత: స్వదేశీ ఆయుధ తయారీపై దృష్టి సారించడం ద్వారా విదేశీ దిగుమతులపై ఆధారపడటం తగ్గించింది.

సైబర్ యుద్ధం: సైబర్ రక్షణ, సైబర్ దాడుల సామర్థ్యాలను చైనా గణనీయంగా అభివృద్ధి చేసింది.

**చైనా అభివృద్ధి సూత్రం**

చైనా అభివృద్ధి సూత్రం కొన్ని కీలక అంశాలపై ఆధారపడి ఉంది:

కేంద్రీకృత నిర్ణయాధికారం: చైనా ప్రభుత్వం దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించి, వాటిని సమర్థవంతంగా అమలు చేస్తుంది.

ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానం: ఐదేళ్ల ప్రణాళికల ద్వారా ఆర్థిక, సాంకేతిక లక్ష్యాలను సాధిస్తుంది. విదేశీ సాంకేతికత గ్రహణం: విదేశీ సాంకేతికతను గ్రహించి, స్వదేశీకరణ చేయడం చైనా విజయానికి ఒక కారణం.

మానవ వనరుల అభివృద్ధి: విద్య, శిక్షణపై భారీగా పెట్టుబడి పెట్టడం ద్వారా నైపుణ్యం కలిగిన కార్మిక శక్తిని సృష్టించింది.

**భారత్ ఎందుకు వెనుకబడింది?**

భారతదేశం అనేక రంగాలలో పురోగతి సాధించినప్పటికీ, చైనాతో పోలిస్తే కొన్ని అంశాలలో వెనుకబడి ఉంది. దీనికి కొన్ని కారణాలు:

మౌలిక సదుపాయాల కొరత: భారత్‌లో రవాణా, విద్యుత్, లాజిస్టిక్స్ వంటి మౌలిక సదుపాయాలు ఇంకా అభివృద్ధి చెందాల్సి ఉంది.

బ్యూరోక్రసీ మరియు నిబంధనలు: సంక్లిష్టమైన బ్యూరోక్రసీ, అవినీతి వంటివి విదేశీ పెట్టుబడులను, పరిశ్రమల ఏర్పాటును అడ్డుకుంటున్నాయి.

విద్య మరియు నైపుణ్యం: చైనాతో పోలిస్తే, భారత్‌లో నైపుణ్యం కలిగిన కార్మిక శక్తి లభ్యత తక్కువ.

ప్రభుత్వ విధానాలలో స్థిరత్వం లేకపోవడం: భారత్‌లో దీర్ఘకాలిక, స్థిరమైన ఆర్థిక విధానాలు అమలు చేయడంలో లోపాలు ఉన్నాయి.

**భారత్‌కు సూచనలు**

**చైనా విజయం నుండి భారత్ నేర్చుకోవాల్సిన అంశాలు:**

మౌలిక సదుపాయాలపై పెట్టుబడి: రవాణా, విద్యుత్, డిజిటల్ మౌలిక సదుపాయాలపై దృష్టి సారించాలి.

విద్యా సంస్కరణలు: నైపుణ్యం కలిగిన కార్మిక శక్తిని సృష్టించడానికి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి.

సరళీకృత నిబంధనలు: వ్యాపార సౌలభ్యం కోసం నిబంధనలను సరళీకరించాలి.

స్థానిక తయారీని ప్రోత్సహించడం: "మేక్ ఇన్ ఇండియా" వంటి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలి.

**చైనా అభివృద్ధి వెనుక సూత్రం ఇదే..**

చైనా అభివృద్ధి వెనుక దాని కేంద్రీకృత ప్రణాళిక, దీర్ఘకాలిక విధానాలు, సమర్థవంతమైన అమలు, సాంకేతిక ఆవిష్కరణలపై దృష్టి కీలక పాత్ర పోషించాయి. భారత్ కూడా ఇటువంటి వ్యూహాలను అవలంబించి, తన స్వంత బలాలను ఉపయోగించుకుంటే చైనాతో సమానంగా పోటీపడే అవకాశం ఉంది. అయితే, దీనికి రాజకీయ స్థిరత్వం, సమర్థవంతమైన పాలన, సామాజిక క్రమశిక్షణ అవసరం



## ప్రతిష్ఠాత్మక కంపెనీలకు భూములు కేటాయిస్తే తప్పేంటి?

- **ప్రోత్సాహకాలివ్వకపోతే రాష్ట్రానికి పెట్టుబడులు ఎలా వస్తాయి?**
- **ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎలా లభ్యమవుతాయి?**
- **పిటిషనర్‌ను ప్రశ్నించిన హైకోర్టు**
- **రాష్ట్రాభివృద్ధి ఆదిలోనే ఉన్నందున భూములు ఎంతకు ఇస్తున్నారో చూడకూడదు**
- **టీసీఎస్ ఏర్పాటుతో 12 వేల ఉద్యోగ అవకాశాలు**
- **ఆ సంస్థకు భూకేటాయింపు నిలిపివేసేలా ఇప్పుడు ఉత్తర్వులివ్వలేం**
- **తేల్చిచెప్పిన ధర్మాసనం**

**జనం పవర్, అమరావతి:**

ప్రోత్సాహకాలు ఇవ్వకపోతే రాష్ట్రానికి పెట్టుబడులు, కంపెనీలు ఎలా వస్తాయని పిటిషనర్‌ను హైకోర్టు సూటిగా ప్రశ్నించింది. ఏపీ అభివృద్ధి ప్రారంభ దశలో ఉందని గుర్తు చేసింది. ఈ నేపథ్యంలో భూములు ఎంత ధరకు ఇస్తున్నారనే విషయాన్ని చూడకూడదంది. పరిశ్రమలను, పెట్టుబడులను ఆకర్షించేందుకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు నామమాత్రపు ధరకు భూములు కేటాయిస్తున్నాయని, ప్రోత్సాహకాలు ఇస్తున్నాయని వెల్లడించింది. ఐటీ అభివృద్ధితో బెంగళూరు, హైదరాబాద్ లాంటి నగరాలు ఎలా అభివృద్ధి చెందాయో చూస్తున్నాం కదా అని వ్యాఖ్యానించింది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రతిష్ఠాత్మక కంపెనీలకు నామమాత్రపు ధరకు భూములు కేటాయిస్తే తప్పేంటని ప్రశ్నించింది. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కంపెనీకి భూమి కేటాయించి ఉండొచ్చని తెలిపింది. విశాఖలో రూ.1,370 కోట్లతో టీసీఎస్ సంస్థ ఏర్పాటు చేయడం ద్వారా 12 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని గుర్తుచేసింది. టీసీఎస్‌కు లీజు విధానంలో భూమిని కేటాయిస్తున్నామని, ఆ భూమిని విక్రయించడం లేదని ప్రభుత్వం చెబుతున్న నేపథ్యంలో ఈ దశలో ప్రక్రియ నిలుపుదలపై ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చిచెప్పింది. టీసీఎస్‌కు భూకేటాయింపు వ్యవహారం ప్రస్తుత పిల్‌లో తాము ఇచ్చే తుది ఉత్తర్వులకు లోబడి ఉంటుందని స్పష్టం చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవిలతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ ఉత్తర్వులు జారీ చేసింది.

**టీసీఎస్‌కు 99 పైసలకే అమ్మేస్తున్నారంటూ పిల్**

విశాఖపట్నంలో రూ.529 కోట్ల ఖరీదు చేసే 21.16 ఎకరాల భూమిని 99 పైసలకు టీసీఎస్ కంపెనీకి కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్ 21న జీవో జారీ చేసిందంటూ 'సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ ప్రాపర్టీ, ఎన్విరాన్‌మెంటల్ రైట్స్' సంస్థ విశాఖ జిల్లా అధ్యక్షురాలు ఎన్.నమ్మిగ్రేస్ హైకోర్టులో పిల్ వేశారు. బుధవారం జరిగిన విచారణలో ఆమె తరఫున న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ వాదనలు వినిపించారు. టీసీఎస్ కంపెనీకి భూ కేటాయింపుపై తమకు అభ్యంతరం లేదన్నారు. అయితే ఏపీఐఐసీ నిబంధనలకు విరుద్ధంగా నగరం నడిబొడ్డున 99 పైసలకు మొత్తం 21.16 ఎకరాలు కేటాయించారని, ఆ భూమిని టీసీఎస్‌కు విక్రయిస్తూ దస్తావేజులు రాసుకోబోతున్నారని చెప్పారు. విక్రయ దస్తావేజు రాసుకుంటే భవిష్యత్తులో టీసీఎస్ సంస్థ పెట్టుబడులు పెట్టకపోయినా, ఉద్యోగాలు కల్పించకపోయినా ఆ భూములను వెనక్కి తీసుకునే అధికారం ప్రభుత్వం కోల్పోతుందన్నారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) ఎస్.ప్రణతి వాదనలు వినిపిస్తూ పిటిషనర్ ఆరోపిస్తున్నట్లు భూమిని విక్రయించడం లేదన్నారు. కేవలం లీజుకు మాత్రమే ఇస్తున్నామని చెప్పారు. పూర్తి వివరాలతో కౌంటర్ వేసేందుకు గడువు కోరారు.



## విచారణ నివేదికను సమర్పించిన కాళేశ్వరం కమిషన్

**జనం పవర్, హైదరాబాద్ :**

కాళేశ్వరం ఆనకట్టలకు సంబంధించి విచారణ నివేదికను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించింది. నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు నివేదిక అందజేసింది. 2024 మార్చి 14న కమిషన్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి విచారించింది. 115 మందిని విచారణ చేసి సాక్ష్యాలు నమోదు చేసింది. కమిషన్ నివేదికతో రాహుల్ బొజ్జా సచివాలయానికి బయల్దేరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు నివేదిక అందించనున్నారు.కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ 2023 ఆఖర్లో కుంగడం, పియర్స్ దెబ్బతినడంతో పాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. 2023 డిసెంబరులో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం, మిగిలిన బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఏర్పడటంపై విజిలెన్స్ విచారణతోపాటు నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ)తో అధ్యయనం చేయించింది. లోపాలు తీవ్రంగా ఉన్నట్లు విజిలెన్స్ ప్రాథమిక నివేదిక సమర్పించింది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతోపాటు వెంటనే కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, భారతదేశ మొదటి లోక్‌పాల్‌గా 2019 నుంచి 2022 వరకు పనిచేసిన జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**జనం పవర్, జగిత్యాల, జూలై 31:** రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్యాంసుందర్ రెడ్డి ఫంక్షన్ హాల్లో గురువారం నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ, మైనారిటీ వికలాంగుల సంక్షేమశాఖ మంత్రి అ డ్లూరి లక్ష్మణ్‌కుమార్ జిల్లా కలెక్టర్‌తో కలసి హాజరయ్యారు. గొల్లపల్లి మండలానికి మంజూరైన 1658 తెల్ల రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయడంతో పాటు కళ్యాణ లక్ష్మీ చెక్కులను, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి నియోజకవర్గంలోని మండల పరిధిలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిర్వహించాలని, అలానే రేషన్ కార్డు రాని వారు కంగారు పడాల్సిన పని లేదన్నారు. రేషన్ కార్డు రాని వారు మీసేవలో కానీ.. లేదంటే ప్రజాపాలనలో మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వాటన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హులైన వారికి మళ్లీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, డిఎస్ఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ ఎంపీడీవో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

### మంత్రి అడ్లూరిని కలసిన అద్దె బస్సుల యజమానుల సంఘ నూతన కమిటీ

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ధర్మపురి పట్టణంలోని తన నివాసంలో ఆర్టీసీ జగిత్యాల డిపో అద్దె బస్సుల యజమానుల సంఘం నూతన కమిటీ మర్యాద పూర్వకంగా కలిశారు. అద్దె బస్సుల యజమానుల సంఘం నూతన కమిటీ మంత్రి లక్ష్మణ్ కుమార్ కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జగిత్యాల డిపో నూతన కమిటీకి మంత్రి లక్ష్మణ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో అధ్యక్షులు మంత్రి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి చుక్క వేణుగోపాల్, ఉపాధ్యక్షులు శీలం సంతోష్ కుమార్, సంయుక్త కార్యదర్శి కాసం శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి వాల్గొండ సురేష్, కార్యవర్గ సభ్యులు ముకుందు కొమురయ్య, రాచకొండ కుమారస్వామి, వేముల మహేష్, కొలగాని మహేందర్, కృష్ణ గౌడ్ ఉన్నారు.

### ఎస్ఆర్కే డెయిరీ ఆధ్వర్యంలో

# పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**జనం పవర్, జమ్మికుంట, జూలై 31:** ఎస్ఆర్కే డెయిరీ మానవసేవే మాధవసేవ నానుడిని ఆచరణలో అమలు చేసి చూపిస్తున్నదని జమ్మికుంట ఎంఈవో ఎం హేమలత అన్నారు. మండల పరిధిలోని కోంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎస్ఆర్కే డెయిరీ సామాజిక బాధ్యతలో భాగంగా బ్యాగుల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 65 మంది పిల్లలకు ఎస్ఆర్కే డెయిరీ సమకూర్చిన స్కూల్ బ్యాగులను ఆమె పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులలో అత్యధిక నిరుపేద కుటుంబాల నుండి వచ్చిన వారే ఉంటారని, వారికి ఉచితంగా స్కూలు బ్యాగులు పంపిణీ చేయడం హర్షనీయమని అన్నారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సమ్మయ్య మాట్లాడుతూ విద్యార్థులలో చిన్నప్పటి నుంచే సేవా భావాన్ని అలవాటు చేయాలని అన్నారు. వారు భవిష్యత్తులో మరెందరికో సేవ చేసేందుకు ఉపయోగ పడుతుందన్నారు. పాఠశాల హెచ్ఎం రవీందర్ మాట్లాడుతూ ఎస్ఆర్కే డెయిరీ యాజమాన్యం తమ పాఠశాలలోని పిల్లలకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు ఎస్ఆ ర్కే సంస్థ అధినేత బండారి మారుతికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎస్ఆర్కే ప్రతినిధులు వేణు, రమేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు బలరాం, కుమారి, నాగరాజు, సీఆర్పీ గుర్రప్ప, వి.వి స్పందన, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'మధ్యాహ్న భోజనానికి నిధులను కేటాయించాలి'

**జనం పవర్, జమ్మికుంట, జూలై 31:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో (బాలురు) ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ విద్యార్థులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, మధ్యాహ్న భోజన పథకానికి సరిపడా నిధులు కేటాయించి విద్యార్థులకు పౌష్టికాహారం అందించి, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. అరవింద్ వెంట ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సందేశ్, సన్నీ, అభిలాష్, వాసు తదితరులు ఉన్నారు.

# జీవో ఉన్న పట్టాలేదు



**జనం పవర్, పెద్దపల్లి జూలై 31:** రెండు దశాబ్దాలుగా నివసిస్తున్న పేద కుటుంబాలకు ఇప్పటికీ ఇంటి పట్టాలు మంజూరు కాలేదని తెలంగాణ ఉద్యమ ఫోరం రాష్ట్ర కార్యదర్శి అనుముల కళావతి ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరిఖనిలోని పరశురాం నగర్‌లో తన భర్త రాజారాం పేరుతో ఇంటి నంబర్ 14-1-87/12 పై 2023 ఏప్రిల్ 13న ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసి, రూ.3,125 రుసుం డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించినట్లు వెల్లడించారు. జీవో నెంబర్ 76 ప్రకారం రెవెన్యూశాఖ అధి కారులు వచ్చి స్థల పరిశీలన చేసి కొలతలు తీసుకున్నప్పటికీ ఇప్పటివరకు పట్టా మంజూరు కాలేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వానికి అనేక మార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ స్పందన లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై అదనపు కలెక్టర్ డి. వేణుకలిసి వినతిపత్రం సమర్పించినట్లు కళావతి తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా స్థలాలను క్రమబద్ధీకరించి హక్కు పట్టాలు మంజూరు చేయాలి అని ఆమె కోరారు.

# ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను బెదిరించిన యువకుడిపై కేసు

**జనంపవర్, గోదావరిఖని, జూలై 31:** రామగుండం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు విధులకు అటంకం కలిగిస్తు ఓవ్యక్తి దురుసుగా ప్రవర్తించిన ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ ఎదురు ట్రాఫిక్ కానిస్టేబుల్ విధుల్లో భాగంగా హెల్మెట్ లేకుండా వెళ్తున్న ద్విచక్ర వాహనదారులను కెమెరాతో ఫోటోలు తీస్తుండగా, అదేదారిగా నడుచుకుంటూ వెళ్తున్న పవర్ హౌస్ కాలనీకి చెందిన అనుమాల మనోజ్ కుమార్ ట్రాఫిక్ కానిస్టేబుల్ విధులకు ఆటంకం కలిగిస్తూ దురుసుగా ప్రవర్తించాడు. "ఫోటోలు బాగా తీయు, బలిసి తీస్తున్నావు, ఇంకెన్ని తీస్తావ్?" అంటూ అనవసర వ్యాఖ్యలు చేస్తూ, ఇష్టం వచ్చినట్టు బూతులు తిడుతూ,ఇంకోసారి ఫోటోలు తీయొద్దంటూ బెదిరించాడు. దీంతో కానిస్టేబుల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు మేరకు వన్ టౌన్ సీఐ ఆదేశాలతో ఎస్ఐ భూమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# టీబీ పరీక్ష నిర్వహణ లక్ష్యాలను పూర్తిచేయాలి

## కలెక్టర్ కోయ శ్రీహర్ష



**జనం పవర్, పాలకుర్తి, జూలై 31:** నవంబర్ నాటికి టీబీ పరీక్ష నిర్వహణ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లో ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని గురువారం కలెక్టర్ ఆకస్మి కంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సిలో ఉన్న వార్డులు, ల్యాబ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీబీ వ్యాధి వచ్చే అవకాశం ఉన్న వల్న రేబుల్ జనాభాను గుర్తించి నవంబర్‌లోపు వారి స్క్రినింగ్, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిర్వహణ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పెద్దపల్లి శాంతి నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనం వండే కిచెన్ ఏరియా, తరగతి గదులను పరిశీలించారు. పిల్లలకు కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట వైద్య అధికారులు డాక్టర్ సరళి, డాక్టర్ లక్ష్మీ భవానీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మందులు అందుబాటులో ఉంచుకోవాలి

## జగిత్యాల కలెక్టర్ బి సత్య ప్రసాద్



**జనం పవర్, జగిత్యాల, జూలై 31:** రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సూచించారు. ఆసుపత్రిలో వైద్య సేవల గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఓపిలను చూస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని చుట్టుపక్కల ఖాళీ ప్లేస్ ఆవరణంలో పిచ్చి మొక్కలు ముళ్ల చెట్లు తొలగించి వెంటనే శానిటేషన్ చేపించాలని అధికారులకు సూచనలు చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రం తోపాటు జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వర్షకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా సీజనల్ వ్యాధులు ప్రబాలకుండా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులు శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచనలు చేశారు. ఓ.పి సేవలు, రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి రిజిస్టర్ పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయ పాలన పాటించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్, కల్లెడ పిహెచ్ సెంటర్ డాక్టర్ సౌజన్య సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 'రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు'

**జనం పవర్, గోదావరిఖని జూలై 31:** నగరాన్ని శుభ్రంగా ఉంచేందుకు రామగుండం మున్సిపల్ అధికాఓరులు చర్యలు ముమ్మరం చేశారు. గురువారం ఫైవ్ ఇంక్ లైన్ చౌరస్తాలో పారిశుధ్య కార్మికులు ఊడ్చిన కొద్దిసేపటికే అక్కడే ఉన్న ఆరు దుకాణదారులు రోడ్డుపై చెత్త వేయడం గుర్తించడంతో వారికి ఒక్కొక్కరికి రూ.500 చొప్పున జరిమానాలు విధించామని సానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం తెలిపారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ జె. అరుణశ్రీ ఆదేశాల మేరకే ఈ చర్యలు చేపట్టినట్టు పేర్కొన్నారు. పౌరులు తడి, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పవర్ హౌస్ కాలనీలో పిచ్చి చెట్లు, పొదలు తొలగించగా, రఘుపతి రావునగర్లో గోడలపై వాల్‌పెయింటింగ్స్ ఏర్పాటు చేశారు. గాంధీనగర్ ప్రాంతంలో శిథిలంగా ఉన్న కొన్ని నిర్మాణాలను తొలగించగా, మరికొన్నింటికి ఖాళీ చేయాలంటూ హెచ్చరిక నోటీసులు జారీ చేశారు. రెవెన్యూ విభాగం ఆధ్వర్యంలో ఇటీవల నిర్మించిన ఇళ్లను గుర్తించి కొలతలు నమోదు చేశారు.

ఈ కార్యాచరణలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ నవీన్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు కిరణ్, నాగభూష ణం, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శంకర్ రావు, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్, మున్సిపల్ సిబ్బంది సుగుణాకర్, యూసఫ్, ఆడెపు శ్రీనివాస్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో అధికారుల వైఫల్యం

## గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మొగురం రమేష్

**కరీంనగర్, జూలై 31:** రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ గురుకులాల్లోని విద్యార్థుల సమస్యలను పరిష్కరిం చడంలో సంబంధిత గురుకుల అధికారులు వైఫల్యం చెందారనిగురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మొగురం రమేష్ ఆరోపించారు. వసతుల కల్పన కోసం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర పాఠశాల విద్యార్థులు పాదయాత్ర నిర్వహించి కలెక్టర్‌ను కలవాల్సి వచ్చిన సంఘటనే ఇందుకు నిదర్శనమన్నారు. అలంపూర్ గురుకులంలో నెలకొన్న సమస్యలను కొద్ది నెలలుగా విద్యార్థులు అక్కడి ప్రిన్సిపాల్,అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించారని తెలిపారు. సీఎం ఇప్పటికైనా స్పందించి గురుకులల్లోని సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్లు వారంలో ఒక్కరోజైనా గురుకులాలను తనిఖీలు చేస్తే సమస్యలు తగ్గే అవకాశం ఉందన్నారు.

# ఓదెల మల్లన్న ఆలయ అభివృద్ధికి కృషి

## ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు



**జనం పవర్, ఓదెల, జూలై 31:** ఓదెల మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయానికి తాజాగా కొత్త పాలక వర్గాన్ని ప్రభుత్వం నియమించింది. పాలకవర్గ సభ్యులను ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య పాలకవర్గాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓదెల మల్లన్న ఆల యాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పిం చడమే ధ్యే యంగా పనిచేస్తామన్నారు. పాలకవర్గ సభ్యులు సేవా భవంతో పనిచేస్తూ ఆధ్యా త్మికత ను పెంపొందించేందుకు పాటుపడాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఓదెల, సుల్తానాబాద్ మండలాలకు చెందిన ప్రజా ప్రతి నిధులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ లీడర్లు, కార్యకర్తలు, జిల్లా పద్మశాలి సేవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఏఎంసీ చైర్మన్ వెంకన్నకు సన్మానం



**జనం పవర్, మంథని, జూలై 31:** మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా నియామకమైన కుడుదుల వెంకన్నను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, సంఘ డైరెక్టర్లు శాలువాతో ఘనంగా సత్కరించినారు. గురువారం మంథని ఏఎంసీ కార్యాలయంలో వెంకన్నకు టోపీ బహు కరించినారు. డైరెక్టర్లు కన్నేబోయిన ఓదెలు, ఎండి అంకుస్, రావికంటి వెంక టేష్‌లతో పాటు పాలక వర్గాన్ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో మం త్రి శ్రీధర్‌బాబు విజయంలో వెంకన్న కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్య క్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు కొత్త శ్రీనివాస్, లెక్కల కిషన్ రెడ్డి, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, నాయకులు ఊదరి శంకర్, పెంటరి రాజు, సాదుల శ్రీకాంత్, దొరగోర్ల శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పెద్దపెల్లి జిల్లా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

# డీజేఎఫ్ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**జనం పవర్, రామగిరి, జూలై 31:** యూనియన్ డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంగా ఆగస్టు 10వ తారీఖున నిర్వహించబోయే రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను రామగిరి ఎస్ఐ తాటి శ్రీనివాస్ ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబోయే 5వ రాష్ట్ర మహాసభను జర్నలిస్టులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమానికి ప్రతి జర్నలిస్టు హాజరు కావాలని డీజేఎఫ్ జాతీయ పీఆర్‌వో, వాస్తవం రాష్ట్ర నెటవర్క్ ఇన్‌చార్జి మామిడి స్వామి, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు, వాస్తవం జిల్లా ఇన్‌చార్జి కన్నూరి రాజు కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కోశాధికారి పెయ్యల రమేష్, బడికెలా కృష్ణ,తాళ్లపల్లి అశోక్ గౌడ్,ఏకు రవీందర్, అనిల్‌యాదవ్, వంశీలు పాల్గొన్నారు.

**రామగిరిలో...** డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంగా ఆగస్టు 10న నిర్వహించబోయే రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను రామగిరి తహసీల్దార్ పి. సుమన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబోయే 5వ రాష్ట్ర మహాసభను జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ పిఆర్ఓ మామిడిస్వామి, జాతీయ కార్యదర్శిసబ్బితం లక్ష్మణ్,పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కన్నూరి రాజు,పెద్దపల్లి జిల్లా కోశాధికారి పెయ్యల రమేష్,బడికెలా కృష్ణ, తాళ్లపల్లి అశోక్ గౌడ్,అనిల్ యాదవ్, వంశీ,మహంకాళి సంపత్,విజయ్ పాల్గొన్నారు.

## బాసర ఆర్జీయూకేటీలో గ్లోబల్ కోట భర్తీ



**జనం పవర్, భైంసా, జూలై 31:** బాసర, మహబూబ్‌నగర్ ఆర్జీయూకేటీ కేంద్రంలో విద్యార్థులు గ్లోబల్ కోట సీట్ల భర్తీకి కౌన్సిలింగ్ ప్రక్రియ ముగిసినట్లు వీసీ గోవర్ధన్ తెలిపారు. 2016 నుంచి ప్రతి సంవత్సరం గ్లోబల్ కోట సీట్లు మిగిలిపోయేవి. కానీ ఈ సంవత్సరంలో మొదటిసారిగా గ్లోబల్ కోట సీట్లు పూర్తిస్థాయిలో భర్తీకావడం విశేషం అని అన్నారు. మొత్తం 118 గ్లోబల్ కోట సీట్లలో బాసర క్యాంపస్‌లో 105, మహబూబ్‌నగర్‌లో 13 సీట్లు భర్తీ అయ్యాయని తెలిపారు.

## ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు



**జనం పవర్, భైంసా, జూలై 31:** ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు మంచి లాభాలు వస్తాయని వ్యవసాయ విస్తరణ అధికారి నారాయణ అన్నారు. గురువారం కుబీర్ మండలంలోని సోనారి గ్రామ రైతు వేదికలో ఉద్యాన %ం% పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఆయిల్ పామ్ మొక్కలకు రాయితీ, నాలుగేళ్ల అంతర, యాజమాని పంట ఖర్చు కింద సంవత్సరానికి 4200 ప్రభుత్వం అందిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సాగుపై దృష్టి సారించాలన్నారు. ఇదే కాకుండా డ్రిప్ ఇరిగేషన్ ద్వారా రాయితీ ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ క్లస్టర్ ఆఫీసర్ యోగేష్, టి ఏ గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో ఎద్దు మృతి



**జనం పవర్, భైంసా, జూలై 31:** విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో మూగజీవుల ప్రాణాలు కోల్పోతున్నాయి. మేతకు వెళ్లిన పశువులు కరెంట్ షాక్కు గురై ప్రాణాలు విడుస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దిలావర్పూర్ మండలంలోని కాల్వ తాండ గ్రామానికి చెందిన బానోత్ నవీన్ గురువారం ఉదయం ఎద్దులను మేత కోసం తన తోట వైపు తీసుకెళ్లారు. అధికార నిర్లక్ష్యం వల్ల తోట సమీపంలో తెగిపడి ఉన్న విద్యు త్ వైర్ వెళ్తున్న ఎద్దుకు తగలడంతో ఎద్దు అక్కడి కక్కడే మృతి చెందింది. నవీన్ గమనించి వెంటనే మరో ఎద్దు వెళ్లకుండా ఆపి ప్రాణాలను కాపాడుకున్నాడు. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూ.70 వేల వరకు ఉంటుందని రైతు వెల్లడించాడు. ఈ విషయాన్ని పై అధికారులు స్పందించి విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తీసుకొని రైతుకు ప్రభుత్వమే ఆదుకొని న్యాయం చేయాలని స్థానికులు విన్నవించారు.

## వర్షానికి కూలిన ఇల్లు



**జనం పవర్, భైంసా, జూలై 31:** సర్నాపూర్ (జి) మండలంలోని గొల్లమడ గ్రామానికి చెందిన నారాయణ అనే బాధితుడి ఇల్లు మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు కూలిపోయింది. దీంతో ఆ బాధితుడికి ఆదుకుని నాధుడు లేక పరిస్థితి హీనంగా మారింది. నిత్యవసర సరుకులు, వస్తువులు కూలిన ఇంట్లోనే ఉండటంతో తడిసి ముద్దయినాయి. తినడానికి తిండి, ఉండడానికి ఇల్లు లేక బాధితుడు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నాడని స్థానికులు వెల్లడిస్తున్నారు. దాదాపు 40 సంవత్సరాలు నుండి ఇదే ఇంట్లో ఉంటున్నామని, ఈమధ్య కురిసిన భారీ వర్షాలవల్లే ఈ ఇల్లు కూలిందని బాధితుడు తెలియజేశారు. బాధితునికి నష్టపరిహారం అందించి, ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకున్నాడు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీతో అర్హులైన పేదలందరికీ మేలు



- నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్
- రేషన్ కార్డు అందరికి ఉండాలి
- ఎమ్మెల్యే రామారావు

**జనం పవర్, భైంసా, జూలై 31:** నూతన రేషన్ కార్డుల పంపిణీతో అర్హులైన పేద ప్రజలందరికీ మేలు జరుగుతుందని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. తానూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన రేషన్ కార్డుల జారీతో పేద ప్రజలకు ఉచిత బియ్యం అందుతాయన్నారు. ప్రజలందరికీ అత్యవసర సమయంలో ఆరోగ్య శ్రీ సంక్షేమ పథకం కూడా రేషన్ కార్డ్ ద్వారానే అమలవుతుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి ఉన్నత చదువుల కోసం ఆదాయ ధృవీకరణ పత్రానికి కావలసింది రేషన్ కార్డు అని గుర్తు చేశారు. అందుకే మన తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుల పంపిణీ వేగవంతం చేయడంతో ప్రతి పేద రైతులలో ఆనందం వ్యక్తం అవుతుందని తెలిపారు.

**రేషన్ కార్డు అందరికీ ఉండాలి**

తన నియోజకవర్గంలో ఏ ఒక్కరూ రేషన్ కార్డు లేకుండా ఉండకూడదని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. రేషన్ కార్డు లేని వారు అప్లై చేసుకుని కొత్త రేషన్ కార్డును పొందాలని చెప్పారు. రేషన్ కార్డు ప్రతి ఒక్కరు ఉచిత బియ్యం పొందాలన్నారు. అదేవిధంగా ఝరి(బి) గ్రామనికి వెళ్లే మార్గంలో కొత్త వంతెన నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్‌ను ఎమ్మెల్యే కోరారు. పదేళ్లుగా వంతెన లేక వరదలు వచ్చినప్పుడు గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. తాను సైతం బ్రిడ్జి విషయమై మంత్రి సీతక్కతో మాట్లాడినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, తానూర్ ఎమ్మార్వో మహేందర్‌రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపిక



**జనం పవర్, మందమర్రి, జూలై 31:** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన కృష్ణవేణి టాలెంట్ పాఠశాల విద్యార్థులు పాల్గొని జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ఈనెల 28న జిల్లాలోని లక్షెట్‌పేట పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల మైదానంలో నిర్వహించిన అథ్లెటిక్ పోటీల్లో జిల్లా నుంచి దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో మందమర్రి పట్టణానికి చెందిన హైదరాబాద్ కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. అండర్ –16 జావెలిన్ త్రోలో దురిశెట్టి నిశాంత్, అండర్–14 లో షహబాజ్ అత్యంత ప్రతిభ కనబరిచి, జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. ఈ సందర్భంగా ఇరువురు విద్యార్థులను మందమరి పట్టణ సీఐ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్లు సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటలలో ఎప్పుడూ ముందుండాలని అన్నారు. ఆగస్టులో హనుమకొండలో నిర్వహించే రాష్ట్రస్థాయి, పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి, మందమర్రి పట్టణానికి గొప్ప పేరు తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కోచ్ రాం వేణును అభినందించారు. ఈ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ రాం వేణు, ప్రధానోపాధ్యాయులు గుణవతి, సీనియర్ ఉపాధ్యాయులు మోకనపల్లి బద్రి, శ్రీజ, షరీనా, శివాని, సదానంద, కృష్ణమోహన్, వెంకటస్వామి పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

## డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేశ్
- అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూమ్ గృహాలను సందర్శించిన సీపీఎం బృందం



**జనం పవర్, భద్రాద్రి కొత్తగూడెం, జూలై 31:** పాత కొత్తగూడెంలో అసంపూర్తిగా నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తిచేసి అర్హులైన పేదలకు ఇవ్వాలని అలాగే అదే పాత కొత్తగూడెంలో పేదలకు పంపిణీ చేసిన ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇంటి నిర్మాణం చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏజే రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాత కొత్తగూడెంలో గల అసంపూర్తిగా నిర్మించిన డబల్ బెడ్రూమ్ ఇల్లు పేదలకు పంపిణీ చేసిన ఖాళీ స్థలాలను గురువారం సిపిఎం బృందం సందర్శించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం దశలవారీగా పోరాట ఫలితంగా ప్రభుత్వం నలభై ఎకరాల ప్రభుత్వ భూమిని కొనుగోలు చేస్తే గత ప్రభుత్వం ఆర్భాటంగా డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టి ఇల్లు పూర్తి అవ్వకుండానే మొండి గోడలకు డ్రా తీసి పేదలను మోసం చేసిందని విమర్శించారు. అలాగే దెబ్బై నాలుగు గజాలు ఖాళీ స్థలం పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చిందని హామీల అమలుకు సమీక్షా సమావేశాలు నిర్వహించడం వల్ల ప్రయోజనం లేదని ఇంటి నిర్మాణం పూర్తవుతుందా లేదా అనే క్షేత్రస్థాయి పరిశీలన ఉండాలని వారు సూచించారు. అలాగే గృహ నిర్మాణ శాఖ మంత్రి పాత డబల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించి గతంలో లబ్ధిదారులుగా ప్రకటించిన వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు పూర్తి చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖాళీ స్థలం ఇచ్చిన పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని అక్కడ నివాసం ఉండడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టే వరకు పేదలకు పంచిన ఖాళీ స్థలంలో ఇంటి నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం కో సం లబ్ధిదారులను కలుపుకొని భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, టౌన్ కమిటీ సభ్యులు జునుమాల నగేష్, ఆవుల శ్రీరాములు నాగకృష్ణ ప్రమోద్ నాయకులు కొలిపాక వెంకటేశ్వర్లు, మురళి, మరియా, కుక్కల ముఖేష్, బాలకృష్ణ రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం వ్యాధులు రాకుండా చూసుకోవాలి



**జనం పవర్, భైంసా, జూలై 31:** ప్రభుత్వ హాస్పిటల్‌లో ఎల్లప్పుడు వైద్యులు అందుబాటు లో ఉండి రోగులకు మెరుగైన సేవలు అందించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. గురువారం తానూర్ పీహెచ్‌సీలో సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. ఇన్, ఔట్ పేషంట్ల విభాగాలు, స్టోర్లు, ఇంజక్షన్లు ఇచ్చు గది, మందులు ఇచ్చు గదుల ను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ ఓపికతో పరీక్షించి, వైద్యం అందించాలన్నారు. రోగులు రాకముందే ఆసుపత్రి అందుబాటులో లేనియెడల చర్యలు తీసుకుంటామని వైద్యులకు కలెక్టర్ హెచ్చరించారు. వైద్యులను , సిబ్బందిని వివిధ అంశాలపై ప్రశ్నించి పలు సూచనలు చేశారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీ



**జనం పవర్, మందమర్రి జూలై 31:** మందమర్రి మండలంలోని అందుగుల పేట గ్రామపంచాయతీ కార్యాలయం లో రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మందమర్రి మండల ఇన్చార్జి కదారి జీవన్ కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో ఒక్క లబ్ధిదారునికి కూడా రేషన్ కార్డు ఇచ్చిన దాఖలు లేవని, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తర్వాత రూ.6 లక్షల 61 రేషన్ కార్డులను అందించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి వీరేందర్, గ్రామ నాయకులు బైరనేని లక్ష్మణ్, కరోబారి మధుకర్ ,రేషన్ డీలర్ వెంకటరెడ్డి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు కార్డన్ సర్చ్

**కార్డన్ సర్చ్‌లో బైకులు, ఐదు ఆటోలు స్వాధీనం**



**జనం పవర్, భైంసా, జూలై 31:** నేరాల నియంత్రణకే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు ముధోల్ మండల సిఐ మల్లేష్ తెలిపారు. తానూర్ మండలంలోని జవుల (బి) గ్రామంలో గురువారం ఉద యం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంటింటికి వెళ్లి వాహనాలను తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని, నంబర్ ప్లేట్ లేని, 49 ద్విచక్ర వాహనాలను, ఐదు ఆటోలు పోలీస్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ డ్రైవింగ్ చేయాలన్నారు. అతివేగం ప్రమాదానికి మూల కారణమవుతుందని వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించి రోడ్డు నియమాలు పాటిస్తూ మెల్లగా వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య కారణం దొంగలించిన సరైన పత్రాలు లేని వాహనాలను వెతికిపడడం, గంజాయి దార్ల్ని నివారించడమే కారణమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ సిఐ మల్లేష్ తో పాటు ముధోల్ ఎస్సై, తానూర్ ఎస్సై, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు కోసం మంత్రికి వినతిపత్రం



**జనం పవర్, భైంసా, జూలై 31:** మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసిలు, కాంట్రాక్టర్లకు పెండింగ్ ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని రాష్ట్రమంత్రి సీతక్కకు నిర్మల్ జిల్లా జెడ్పిటిసిల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు పత్తి రెడ్డి రాజశేఖర్ రెడ్డి వినతి పత్రం సమర్పించారు. నిర్మల్ జిల్లాలోని పలు గ్రామపంచాయతీలో గల ప్రభుత్వ హయాంలో లక్షలాది రూపాయల పనులను చేయడం జరిగిందన్నారు. చేయించిన బిల్లులు రాక పలువురు మానసిక శోభకు గురవుతున్నారు. తక్షణమే ఈ విషయాన్ని స్పందించి న్యాయం చేయగలరని మంత్రిగారికి విన్నవించారు. లేనియెడల పరిణామాలు ఉంటాయని వెల్లడించారు. సొంత డబ్బుతో చేయించిన పనుల బిల్లులు రాకపోవడంతో ఉన్న ఇల్లు ,భూమి అమ్మే పరిస్థితికి వచ్చామనన్నారు. వెంటనే ఈ సమస్యను అసెంబ్లీలో చర్చించి బిల్లులు అమలు అయ్యే విధంగా చూడాలన్నారు.

## దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంచాలి

**జిల్లా మహిళ అధ్యక్షురాలు కాలువ సుగుణ**



**జనం పవర్, జన్నారం జూలై 31:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులు, వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళలు, నేత, గీత కార్మికులకు, పెన్షన్ డబ్బులు పెంచి ఇవ్వాలని జిల్లా మహిళ అధ్యక్షురాలు కాలువ సుగుణ డిమాండ్ చేశారు. జన్నారం మండలంలో మాట్లాడుతూ... టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో రేవంత్‌రెడ్డి వికలాంగులకు రూ.6వేలు, వృద్ధులు, వితంతులకు చేయూత పెన్షన్ రూ.4వేలకు పెంచి ఇస్తామని మేనిఫెస్టోలో హామీనిచ్చారన్నారు. తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీని అమలు చేయడం లేదని ఆరోపించారు. 20 నెలలుగా వికలాంగులు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వితంతులు, నేత, గీత కార్మికులు ప్రతినెల రూ. 2వేలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ కోసం ప్రభుత్వం రూ. 20వేల కోట్లు కేటాయించిందని, ఆ రూపాయలు పేదవారైన వికలాంగులు, వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళల పెన్షన్ డబ్బులేనని, ఎవరివి ఎవరికి ఇచ్చినట్లు అని ప్రశ్నించారు. కాళ్లు చేతులు లేని పేదవారి డబ్బులు తీసి భూములు ఉన్నవారికి ఇస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వికలాంగులు, వృద్ధులు, వితంతుకు పెన్షన్ ఇవ్వాల్సిందేనని, డిమాండ్ చేశారు. పెన్షన్ పెంచి ఇస్తారా లేదా అనేది తేల్చుకోవడం కోసమే ఆగస్టు 13న చలో హైదరాబాద్ మహాగర్జన నిర్వహిస్తున్నామన్నారు. పేదవారి ఆకలి బాధ తెలుసు వికలాంగులు, వృద్ధులు, వితంతుల హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని అన్నారు. భూములు ఉన్నవారికి ప్రభుత్వం రుణమాఫీలు చేస్తుంది, రైతు భరోసా ఇస్తుంది కాని కాళ్లు చేతులు లేని వికలాంగులకు పెన్షన్ పెంచి ఇవ్వడానికి మనస్సు రావడం లేదని విలేవాదిని కొట్టి ఈ ప్రభుత్వం ఉన్నవాడికి పెడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు, వృద్ధులు, తదితరులు, పాల్గొన్నారు.

# బురద గుంటను తలపిస్తున్న ఎంపీడీవో కార్యాలయం

**- శిథిలావస్థలో భవనం - ఇబ్బందుల్లో ఉద్యోగులు, ప్రజలు**

**జనం పవర్, నడికూడ, జూలై 31:** మండల అభివృద్ధికి మార్గదర్శిగా ఉండాల్సిన ఎంపీడీవో కార్యాలయం నేడు ఓ బురద కుంటగా దర్శనమిస్తుంది. కాసిన్ని చినుకులు పడితే చాలు కార్యాలయం ప్రాంగణం నీటితో నిండిపోతూ, ప్రజలకు నిజమైన యాతనను మిగులుస్తోంది. ప్రజల అవసరాలకు కేంద్ర బిందువుగా ఉండే ఎంపీడీవో కార్యాల యానికి వర్షాకాలంలో వెళ్లేందుకు జనాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక్క వర్షానికే కార్యాలయం ముందు నీటి మడుగులు, బురదగుంతలు ఏర్పడుతున్నాయి. అది కూడా రోజు జనసంచారం ఉన్న ప్రాంతంలో చెప్పులు చేత పట్టుకొని, మట్టిలో నడిచి, ఫైళ్లను తడవకుండా పట్టుకొని లోపలికి వెళ్తున్న ప్రజలను చూస్తే అధికార యంత్రాంగానికి పౌరుల పట్ల ఉన్న గౌరవం ఏమిటో స్పష్టమవుతోంది. ఈ కార్యాలయంలో అధికారుల మనస్తత్వం, చలనం లేని పని





తీరే ఇందుకు కారణమని స్థానికులు మండిపడుతున్నారు. అంతే కాదు, కార్యాలయం పక్కనే ఇంకుడు గుంత మరమ్మతు చేయకుండా వదిలిపెట్టారు. చెరువుల్లో చేపలు పట్టాలంటే వలలుంటాయి, కానీ ఈ చెరువులాంటి కార్యాలయంలో అధికారులు మాత్రం చేతులెత్తేస్తున్నారు. వృద్ధులు, వికలాంగులు ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారని పట్టించుకోవడం లేదు. ఇది తాత్కాలిక సమస్య కాదు, ప్రతీ వర్షాకాలంలో పునరావృతమవుతున్న గండం. అయినా స్పందన శూన్యం. ఈ విధంగా కార్యాలయ ప్రాంగణమే ఈ స్థితిలో ఉంటే, మిగతా అభివృద్ధి పనులు ఎలా నడుస్తా స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయాన్ని తక్షణమే జిల్లా కలెక్టర్, నియోజకవర్గ ఎమ్మెల్యే పరిశీలించి మట్టి పోయించి నీటి నిల్వను నివారించాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

**పెచ్చులూడుతోన్న కార్యాలయం..**

నడికూడ ఎంపీడీఓ కార్యాలయం శిథిలావస్థకు చేరుకొంది. స్లాబ్ ఎప్పుడు కూలుతుందో అని భయపడుతూ ఉద్యోగులు బిక్కుబిక్కు మంటూ విధులు నిర్వహిస్తున్నారు. ఎంపీడీఓ కార్యాలయం భవనం స్లాపు కొన్ని రోజుల నుంచి పెచ్చులూడుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎంపిడిఓ నూతన కార్యాలయాన్ని మంజూరు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**- ఎస్పీ రావుల గిరిధర్**



**జనం పవర్, వనపర్తి, జూలై 31:** నేరాలను నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారంవీపనగండ్ల మండలం పులగర్చెర్లలో గ్రామ రైతు సంఘం మహిళా సంఘాల సహకారంతో ఏర్పాటు చేసిన 10 అధునాతన సీసీ కెమెరాలను ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగతనాల నివారణకు, రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు పోలీసు వారికి ఎంతో ఉపయోగ పడుతున్నాయని తెలిపారు. ప్రజలందరు ఐక్యంగా ఉండాలని కోరారు. కొత్త వ్యక్తులు కన్పిస్తే జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సంఘ విద్రోహ కార్యక్రమాలకు పాల్పడే వారి గురించి తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వీపనగండ్ల ఎస్సై రాణి, సీసీఎస్ ఎస్సై మంజునాథ్ రెడ్డి, గ్రామ రైతు కమిటీ సంఘం, మహిళా సంఘం నాయకులు, మహిళలు, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ఉంటాం

**- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**జనం పవర్, వరంగల్ జిల్లా జూలై 31:** ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట మండలంలోని చెన్నారంకు చెందిన మంద రిషిత్‌కు మంజూరైన 7 లక్షల ఎల్వోసీని ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. రిషిత్ మూడేళ్లుగా చెవ్వు ఆపరేషన్ కోసం డబ్బుల కోసం బాధపడుతున్న క్రమంలో ఎమ్మెల్యే ప్రభుత్వం నుంచి సాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన అన్ని సమస్యలను పరిష్కరిస్తానని, ప్రభుత్వం నుంచి సాయం ఇప్పిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మంద నాగరాజు, కొమురమ్మలు ఎమ్మెల్యే నాగరాజుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, కాంగ్రెస్ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న, ఓబీసీ జనరల్ సెక్రెటరీ ఉప్పరపల్లి యాదగిరి, మండల యూత్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, జిల్లా యూత్ నాయకులు బిర్రు రాజు, బర్ల సతీష్, మాజీ గ్రామ సర్పంచ్ సింధం లఓఈ్మనారాయణ, కల్లెపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కేంద్రం చట్టబద్ధత చేయాలి

**- టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా**



**జనం పవర్, వనపర్తి, జూలై 31:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు రక్షణ కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాలపి తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాష డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభ ఆమోదించిన బిల్లులకు కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన జరిపిన అనంతరం బీసీలకు విద్యా, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు, అలాగే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి శాసనసభ ఆమోదించిన బిల్లును ఆమోదించడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేయకుండా పార్లమెంట్‌లో చట్టం చేసి తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని కోరారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ వాదన అసంబద్ధమైనదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలను కేంద్రం ఆమోదించకపోవడం ఫెడరేషన్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినట్లు ప్రజా భాగస్వామ్యాన్ని విస్తరించడానికి రిజర్వేషన్లు కీలకమన్నారు. బీజేపీ ప్రభుత్వం ఈ విశాల దృక్పథాన్ని అర్థం చేసుకోకుండా ప్రజలను గందరగోళం చేసే ప్రయత్నం చేస్తోందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నిక్కచ్చిగా తన వైఖరి చెప్పకుండా దాటవేస్తూ దోబూచులాడుతోందని ఆరోపించారు. సామాజిక తెలంగాణ దిశగా అడుగులు వేసేందుకు రాష్ట్రంలోని వివిధ సామాజిక శక్తులు, తెలంగాణ జన సమితి చేసిన పోరాటాలతో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఆర్డినెన్స్ సాధించుకోగలిగామన్నారు. ఈ సమావేశంలో పిక్కిలి బాలయ్య, రమేష్ పాల్గొన్నారు

# జర్నలిస్టుల హక్కుల సాధనే డీజేఎఫ్ లక్ష్యం

**- సంఘం జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి - చలో పెద్దపల్లి పోస్టర్ ఆవిష్కరణ**

**జనం పవర్, హనుమకొండ, జూలై 31:** జర్నలిస్టుల హక్కుల సాధనే డీజేఎఫ్ లక్ష్యమని ఆ సంఘం వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి అన్నారు. గురువారం హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీ ఎస్‌డీఎల్‌సీ ప్రాంగణంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద వరంగల్ ఉమ్మడి జిల్లా డీజేఎఫ్ ఆధ్వర్యంలో ఛలో పెద్దపల్లి వాల్ పోస్టర్‌ను డీజేఎఫ్ వ్యవస్థాపకులు, డీజేఎఫ్ జాతీయ అధ్యక్షులు మనసాని కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రీడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి జర్నలిస్ట్‌కు ఇల్లు లేదా ఇంటి స్థలం ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి జర్నలిస్ట్ కుటుంబానికి అందే వరకు జర్నలిస్టుల పక్షాన డీజేఎఫ్ నిరంతరం అలు పెర గని పోరాటం చేస్తోందని మానసాని కృష్ణారెడ్డి స్పష్టం చేశారు.


రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆగస్టు 10న పెద్దపల్లిలో జరిగే డీజేఎఫ్ రాష్ట్ర 5వ



మహాసభకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి జర్నలిస్ట్ మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీజేఎఫ్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి, జాతీయ కార్య దర్శి కోల శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు పార్వతి రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి సోరుపాక రాజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాగంటి మంజుల, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కాసుల శ్రీనివాస్, డీజేఎఫ్ నాయకులు మనసాని నరేందర్ రెడ్డి, ఇ. అశోక్, కె.కిరణ్ కుమార్, పి. శ్రీనివాస్, ఎండీ ఆదిల్, ఎండీ అంజాద్, ఎస్. రాజు, సీహెచ్ సతీష్, సి.శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా డీజేఎఫ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలి

**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**జనం పవర్, పరకాల, జూలై 31:** దొంగ హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కారు ఏ ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని, కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం పరకాలలో పార్టీ పట్టణ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో నెలకొన్న పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికలు ఎప్పుడూ వచ్చినా బీఆర్ఎస్ సత్తా చాటడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం పనిచేసే వారికే అవకాశాలు పార్టీ కల్పిస్తుందన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేదిలేదన్నారు.

బీఆర్ఎస్ అధికారంలో ఉండగా పదవులు అనుభవించి మోసం చేసి పార్టీ మారిన ద్రోహులను ఎట్టి పరిస్థితుల్లో తిరిగి తీసుకునేదిలేదని స్పష్టం చేశారు. ఈ నెల 5 నుంచి పరకాల పట్టణంలో వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించి ఐదు రోజుల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేయాలని సీనియర్ నాయకులకు ఆదేశించారు. అనంతరం పట్టణ కమిటీ ఎన్నిక ఉంటుందని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. కమిటీల ఏర్పాటుకు ఇంచార్జీలుగా పరకాల మాజీ ఎంపీపీ నేతాని శ్రీనివాస్ రెడ్డి, సంగెం మండల మాజీ జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, నడికుడ మండల మాజీ రైతు బంధు కన్వీనర్ సూదాటి వెంకటేశ్వర రావు, దామెర మండల పార్టీ అధ్యక్షుడు గండు రాము, పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులను మాజీ ఎమ్మెల్యే నియమించారు. పరకాల మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేసే విధంగా కమిటీల ఏర్పాటు ఉండాలన్నారు. పార్టీలో అవకాశాలు రాని నాయకులు, కార్యకర్తలు నిరాశ చెందవద్దన్నారు. పార్టీ అందరికి సముచిత స్థానం కల్పిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ అక్రమ కేసులు, బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. మీకు అండగా ఎల్లపుడు నేను ఉంటానని రాబోయే రోజులు బీఆర్ఎస్‌వేనన్నారు. కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఐ కళాశాలల్లో అత్యాధునిక కోర్సులు

**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**జనం పవర్, వనపర్తి, జూలై 31:** ప్రజా ప్రభుత్వం ఐటీఐ కాలేజీల్లో అత్యాధునిక కోర్సులు ప్రవేశపెట్టిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం ప్రభుత్వ ఐటీఐ కాలేజీల్లో క్రొత్తగా ప్రవేశ పెట్టిన ఆరు వృత్తి విద్యా కోర్సుల అడ్మిషన్ల కోసం ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన తెలంగాణ రైసింగ్ 2047 విజన్‌లో భాగంగా టాటా కంపెనీ సౌజన్యంతో ఐటీఐలను ఏటీసీ (అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్స్)గా అభివృద్ధి చేశారన్నారు. అనంతరం ఎమ్మెల్యే కోర్స్‌ల వివరాలు, ఏటీసీ నిర్మాణ పనులను గురించి, కళాశాలలో గల అవసరాల గురించి ప్రిన్సిపాల్‌తో చర్చించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు, కళాశాల బృందం, ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకులు శ్రీకాంత్, శేషాంక్ సాగర్, అనిల్ కుమార్, ఎంజీ నబీల్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జనం పవర్, పెద్దపల్లి, జూలై 31:** పెద్దపల్లి పట్టణంలో రోడ్ వెడల్పు పనుల నేపథ్యంలో విద్యుత్ పోల్స్ మరమ్మతుల కోసం ఆగస్టు 1, 2025 (శుక్రవారం) ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అదనపు సహాయ ఇంజినీర్ సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. రంగంపల్లి, సెయింట్ ఆన్స్ స్కూల్, ఇండియన్ గ్యాస్ గోడౌన్, హనుమ టెంపుల్, చెరుకు మహేష్ ఫ్లాట్స్, బీసీ, ఎస్టీ హాస్టళ్లలో విద్యుత్ అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## బాల సదన్, శిశుగృహ సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జ్



**జనం పవర్, కరీంనగర్, జూలై 31:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ కే.వెంకటేష్ పట్టణంలోని బాల సదన్, శిశుగృహాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులతో ముచ్చటిస్తూ కష్టపడి చదువుకుని, ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. బాలసదన్, శిశు గృహాలలో వంటశాల,
ఆహార పదార్థాలను నిలువచేసే గదులను తనిఖీ చేశారు. పిల్లలు క్రమశిక్షణను అలవర్చుకోవాలని, తమ ఆరోగ్య సమస్యలపై శ్రద్ధ వహించాలని కోరారు. అధికారుల గైర్హాజర్ పై అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు పండ్లను పంపిణీ చేశారు. ఎలాంటి న్యాయపరమైన, న్యాయ సేవలు అవసరమైనా సంప్రదించవలసిందిగా ఆదేశించారు.

# ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుపై ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**

**ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి**



**కరీంనగర్, జూలై 31:** శాతవాహన యూనివర్సిటీ కేంద్రంగా ప్రభుత్వం ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి స్పష్టం చేశారు. ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుపై జిల్లా ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని లేని పక్షంలో వారి జిల్లాలో తిరగనిచ్చేది లేదని హెచ్చరించారు. గురువారం ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం బోధనా రుసుములు, ఉపకార వేతనాలను విడుదల చేయకపోతే విద్యార్థుల చదువుల పరిస్థితి ఏమిటని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజాపాలన వచ్చినా విద్యారంగ పరిస్థితుల్లో మార్పేమీ లేదని ఆయన ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలకు, చేతలకు పొంతన లేకుండా పోయిందన్నారు. విద్యా శాఖకు మంత్రి లేక విద్య వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని తెలిపారు.

గత నాలుగేళ్లగా ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలను ప్రభుత్వం విడుదల చేయడం లేదని, రాష్ట్రంలో ప్రభుత్వం మారినా, పాలన మాత్రం అలానే కొనసాగుతుందని అన్నారు. విద్యార్థుల పట్ల వివక్ష చూపిన ప్రభుత్వాలు మనుగడ సాధించలేవని అయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్స్ బకాయిల కోసం ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పలుమార్లు ఆందోళన నిర్వహించినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని విమర్శించారు. ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందన్నారు. గత నాలుగు ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఎక్కువ శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి చదువుకుంటున్నారని, రూ. 8,158 వేల కోట్ల పెండింగ్ బకాయిలు ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి కేటాయించడం ద్వారానే విద్యా రంగ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామారావు, వెంకటేష్, మచ్చ రమేష్, ఆఫీస్ బేరర్స్ మామిడిపల్లి హేమంత్, కేశబోయిన రాము యాదవ్, కనకం సాగర్, లద్దునూరి విష్ణు, కసిరెడ్డి సందీప్ రెడ్డి, బోల్లి సాయి కృష్ణ, బోయిన విష్ణు, శ్రావణ్, అశోక్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**




**జనం పవర్, జగిత్యాల, జూలై 31:** పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతమని, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందుతున్న ఏఎస్ఐ చంద్రయ్య, హెడ్ కానిస్టేబుల్ ఎండి అహ్మద్ పాషాలను శాలువా, పూల మాలలతో ఎస్పీ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ పాల్గొని మాట్లాడారు. ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని, విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని అన్నారు. సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన సేవను మరువమని, మీ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చని పోలీసు రిటైర్‌మెంట్ కేవలం వృత్తికే.. కానీ వ్యక్తిత్వానికి కాదని అన్నారు.

అనంతరం పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ చంద్రయ్య, హెడ్ కాని స్టేబుల్ అహ్మద్ పాషాలను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్‌తో ఘనంగా వీడ్కోలు పలి కారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కిరణ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నుంచి కిన్నెర మల్లవ్వ సస్పెండ్

**కరీంనగర్, జూలై 31:** సిపిఐ జిల్లా ఆహ్వానిత కార్యవర్గ సభ్యురాలు, భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కిన్నెర మల్లవ్వను సంవత్సరం పాటు పార్టీ నుండి సస్పెండ్ చేశారు. క్రమశిక్షణ ఉల్లంఘన, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పతున్నారనే ఆరోపణలపై ఆమెపై ఈ చర్య తీసుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు. మల్లవ్వపై వచ్చిన ఆరోపణలపై నియమించిన విచారణ కమిటీ ఆరోపణలు వాస్తవమే అంటూ జిల్లా పార్టీకి నివేదిక అందించడంతో కార్యవర్గ సమావేశంలో చర్చించి సభ్యుల ఏకాభిప్రాయం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన వెల్లడించారు.

## 7న సన్నాహక సభను విజయవంతం చేయాలి

**ఎంఆర్‌పిఎస్ కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ**



**జనం పవర్, హుజురాబాద్, జూలై 31:** హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రతాప్ సాయి గార్డెన్‌లో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎంఆర్‌పిఎస్ ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హుజురాబాద్, మానకొండూరు నియోజకవర్గాల మండలాల ఇన్‌చార్జులు పాల్గొన్నారు. ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్‌బి స్టేడియంలో నిర్వహించనున్న 'సింహగర్జన సభ' సందర్భంగా ఆగస్టు 7న హుజురాబాద్‌లో జరగనున్న సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆ సభకు మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీస్ కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మాదిగ రాజు మాట్లాడుతూ వికలాంగుల ఆర్థిక భద్రతకు ఆసరా పింఛన్ పెంపు అత్యంత అవసరమని అన్నారు. ప్రభుత్వానికి డిమాండ్లు వినిపించాలంటే ప్రజల మద్దతుతో గళం విప్పాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ మాదిగ, హుజురాబాద్ మండలం ఇన్చార్జీలు మొలుగూరి అశోక్ మాదిగ, కో ఇన్‌చార్జ్ రోంటాల రాజు మాదిగ, జమ్మికుంట మండల ఇన్చార్జులు అంబాల రాజు మాదిగ, మిట్టపల్లి రాజేష్ మాదిగ, కో ఇన్చార్జి, ఇల్లంతకుంట మండలం ఇన్చార్జి ఎర్ర ఆదిత్య మాదిగ, వీణవంక మండల ఇన్చార్జీలు దేవునూరి రవీందర్ మాదిగ, విహెచ్పిఎస్ ఇన్చార్జులు అంతడుపుల సంపత్ మాదిగ, వడ్డేపల్లి రమేష్ మాదిగ, విహెచ్పిఎస్ హుజురాబాద్ మండల అధ్యక్షులు, దివ్యాంగ సమాచారం వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**- ఆర్డీవో కే. మహేశ్వర్**



**జనం పవర్, కరీంనగర్, జూలై 31:** పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాల్సిన బాధ్యత రాజకీయ పార్టీల ప్రతినిధులపై ఉందని కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ అన్నారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఓటు హక్కు నమోదుపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రాజకీయ పార్టీ ప్రతినిధులు ఓటు హక్కు విషయంలో ప్రజలను చైతన్యపరచాలని కోరారు. ఆరోగ్యవంతమైన ఎన్నికలు నిర్వహించుకునేలా రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నుండి మడుపు మోహన్, బిఆర్ఎస్ పార్టీ నుండి సత్తినేని శ్రీనివాస్, బిజెపి పార్టీ నుండి నాంపల్లి శ్రీనివాస్, బీఎస్పీ పార్టీ తరపున సిరిసిల్ల అంజయ్య, టిడిపి పార్టీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య పాల్గొన్నారు.

# బీజేపీ బురద రాజకీయాలు మానుకోవాలి

**ఆర్‌ఓబి జాప్యానికి వారే కారణం: సుడా చైర్మన్ కోమటిరెడ్డి**



**జనం పవర్, కరీంనగర్, జూలై 31:** స్థానిక తీగలగుట్టపల్లి రైల్వే వంతెనకు సంబంధించి సంబంధిత శాఖ నుంచి స్ట్రక్చరల్ డిజైన్, డ్రాయింగ్స్ మార్చి వరకు పూర్తి చేయలేక పోయారని శాతవాహన పట్టణ అభివృద్ధి సంస్థ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. రైల్వే శాఖ అలసత్వానికి, నిర్లక్ష్యానికి బీజేపీ నేతలే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. భూ సేకరణ సమస్యల వల్లనే పనులు ఆలస్యం అవుతున్నాయని ఆ పార్టీ నేతలు రాష్ట్ర ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గురువారం ఆయన ఆర్‌ఓబి నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించి విలేకరులతో మాట్లాడుతూ ఈ పనులు ప్రారంభించడానికి బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు గతంలో పోటీపడి శంఖుస్థాపనలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం అదే బీఆర్ఎస్ నాయకుడు బీజేపీ ముసుగు వేసుకొని ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నాడని అన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెరవెనుక నుంచి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

# టిడబ్ల్యూజెఎఫ్ కార్యవర్గానికి ఆత్మీయ సన్మానం

**జనం పవర్, జగిత్యాల ప్రతినిధి, జూలై 31:** భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. గురువారం జిల్లా కేంద్రంలోని బిఎల్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్యం, జున్ను రాజేందర్‌లు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. ఎటువంటి జీతభత్యాలు తీసుకోకుండా సామాజిక సేవలో తమ జీవితాలను కొనసాగిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం అన్నివేళలా, అన్ని విధాల సహకారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, కొత్త అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ద్యావర సంజీవరాజు, ఎం.రవీందర్ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రేణికుంట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాగం రమేష్, కాసం శ్రీనివాస్ రెడ్డి, పిప్పరి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆముద లింగారెడ్డి, సంయుక్త కార్యదర్శి అనంతుల కాంతారావు, కార్యవర్గ సభ్యులు వేముల కృష్ణ, ఎండి ఆజం, చింతా రోజా, గోపాడి నరేందర్ రావు, కొప్పుల శ్రీధర్, బాస మహేష్, రమేష్ పాల్గొన్నారు.



# ఎరువుల సమస్య రాకుండా చూడాలి: కలెక్టర్ పమేలా సత్పతి



**జనం పవర్, కరీంనగర్, జూలై 31:** జిల్లాలో రైతులకు ఎరువుల సమస్య రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి వ్యవ సాయ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమా వేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేయాలని, ఎరువుల దుకాణాల్లో ధరల పట్టికను సూచించేలా బోర్డును ఏర్పాటు చేయించాలన్నారు. ఎరువులు నిల్వ చేసే గోదాము లు శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి కొనుగోలును తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని పేర్కొ న్నారు. స్టాక్ నిల్వ వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. దుకాణాల్లో తప్పనిసరిగా టోల్ ఫ్రీ నెంబర్ రైతులకు కనిపించేలా ఏర్పాటు చేయించాలని అన్నారు.

**ఆయిల్ ఫామ్ సాగు పెంచాలి..**

జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పెంచేందుకు చర్య లు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఆయిల్ ఫాం సాగు చేస్తే కలిగే లాభాలు, ప్రభుత్వం అందించే రాయితీని రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

**గడ్డి మందు విక్రయంలో నిబంధనలు పాటించాలి..**

పంటల్లో కలుపు నివారణకు ఉపయోగించే గడ్డి మందును విక్రయించే పెస్టిసైడ్ డీలర్లు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. గురువారం గడ్డి మందు వినియోగం, దుష్పరిణామాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గడ్డి మందు పిచికారీ సమయంలో జాగ్రత్తలు తీసుకోకుంటే, రైతుల ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు దెబ్బతిని ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందన్నారు. ఈ మందు మీద పడినా ప్రమాదమేనని అన్నారు. విక్రయించిన డీలర్ వద్ద రైతుల వివరాలు ఉండాలని సూచించారు. రైతుల సంతకం, ఆధార్, పట్టాదారు పాసు పుస్తకం, ఫోన్ నెంబర్ వివరాలు తీసుకోవాలన్నారు. ఈ మందు విక్రయించే సమయంలో రసీదుపై డీలర్ సంతకం, పంటలకు మాత్రమే ఉపయోగిస్తానని రైతు సంతకం తీసుకోవాలన్నారు. అందరూ డీలర్లు తమ పరిధి ఏఈఓ, ఏవోల ఫోన్ నెంబర్లు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. ఏఈఓ అనుమతి లేకుండా ప్రమాదకరమైన ఈ మందును రైతుకు అమ్మవద్దని సూచించారు.

**వివరాలు సిద్ధం చేయాలి..**

జిల్లా వ్యాప్తంగా గత సంవత్సర కాలంలో ఈ మందును మండలాల వారీగా ఎంతమంది రైతులు వినియోగించారో వివరాలు సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

**దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలి..**

ఈ మందుతో కలిగే దుష్పరిణామాలపై రైతు వేదిక, రైతు నేస్తం కార్యక్రమాల్లో అన్నదాతలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. శానిటేషన్ పనులకు ఉపయోగించే ఈ మందును విక్రయించేటప్పుడు పట్టణాల్లో కమిషనర్, పంచాయితీల్లో కార్యదర్శి సంతకం తప్పనిసరిగా ఉండాలని డీలర్లను ఆదేశించారు.

డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో పంటలో కలుపు నివారణకు ఎక్కువగా ఈ గడ్డి మందును వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మందు పిచికారీ సమయంలో జాగ్రత్తలు తీసుకోకుంటే రైతుల ప్రాణాలకే ముప్పని పేర్కొన్నారు.

ఈ గడ్డి మందుకు విరుగుడు లేదన్నారు. ఈ మందును ఇంట్లో స్టోర్ చేస్తే ప్రమాదకరమని.. చిన్న పిల్లలకు దూరం ఉంచాలని పేర్కొన్నారు. సామాజిక బాధ్యతగా దీనిని అరికట్టేందుకు కృషి చేయాలని ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసి విన్నవించినట్లు పేర్కొన్నారు. సాధ్యమైనంత వరకు దీనిని వినియోగించవద్దని కోరారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఏడీఏలు శ్రీధర్, మహేష్, రాజేందర్, ప్రియదర్శిని, పెస్టిసైడ్ డీలర్ల అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బోల్డ్‌గా ఉన్నంత మాత్రాన.. అలా ప్రవర్తిస్తున్నట్టు కాదు: అనసూయ

సినీనటుడు సోనూసూద్ మరోసారి తన పెద్ద మనసు చాటుకున్నారు. దేశంలో కరోనా సమయంలో ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందించి 'రియల్ హీరో' అనిపించుకున్న ఆయన జులై 30న 52వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈసందర్భంగా ఆయన మరో గొప్ప పనికి శ్రీకారం చుట్టారు. వృద్ధాశ్రమాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించారు. 500 మంది వృద్ధులకు ఇందులో ఆశ్రయం కల్పించనున్నట్లు తెలిపారు. ఎవరూ లేని వృద్ధులకు సురక్షితమైన ప్రేమతో కూడిన వాతావరణాన్ని సృష్టించేందుకు ఈ ప్రయత్నమని చెప్పారు. వాళ్లకు కేవలం ఆశ్రయం ఇవ్వడంతో పాటు వైద్య సంరక్షణ, పోషకాహారం కూడా అందించనున్నట్లు వెల్లడించారు. మలివయసులో వారికి కావాల్సిన ఎమోషనల్ సపోర్ట్ కూడా అందించేలా వృద్ధాశ్రమాన్ని ఏర్పాటుచేయనున్నట్లు చెప్పారు. దీంతో ఈ రియల్ హీరోపై మరోసారి ప్రశంసల వర్షం కురుస్తోంది. సోనూసూద్ గొప్ప మనసు చాటుకోవడం ఇదే తొలిసారి కాదు. కరోనా సమయం నుంచి ఆయన తరచూ ఇలాంటి పనులు చేస్తూనే ఉన్నారు. సినిమాలో విలన్ పాత్రల్లో నటించిన ఆయన లాక్‌డౌన్ కాలంలో వలస కూలీలను తన సొంత ఖర్చులతో సొంతూళ్లకు పంపించడం ద్వారా రియల్ హీరోగా జనం హృదయాల్లో చోటు దక్కించుకున్నారు. ఆ తర్వాత నుంచి సోషల్ మీడియా వేదికగా తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ వారికి సాయం చేస్తున్నారు. ఆయన సామాజిక సేవలకు గాను మిస్ వరల్డ్ 2025 ఫైనల్స్ వేడుకలో ప్రతిష్ఠాత్మక మానవతావాది అవార్డును అందుకున్న విషయం తెలిసిందే.



# గొప్ప మనసు చాటుకున్న సోనూసూద్.. వృద్ధాశ్రమం ఏర్పాటు

బోల్డ్‌గా ఉండటమంటే అగౌరవంగా ప్రవర్తిస్తున్నట్టు కాదని వ్యాఖ్యాత, నటి అనసూయ అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. తన డ్రెస్సింగ్ స్టైల్‌ను కొందరు విమర్శించారని అందులో పేర్కొన్నారు.''నన్నెవరు కామెంట్ చేసినా ప్రస్తుతం సైలెంట్‌గా ఉంటున్నా. కానీ, నా జీవన విధానాన్నే విమర్శిస్తుంటే మాట్లాడక తప్పడం లేదు. కొన్ని సోషల్ మీడియా ఛానెల్స్ నన్ను లక్ష్యంగా చేసుకున్నాయి. ఆయా వీడియోల్లో మహిళలే నన్ను విమర్శించారు. వారెవరో నాకు తెలియదు. నేను వారికి తెలియదు. అయినా నా వ్యక్తిగతం గురించి మాట్లాడారు. అవును.. నేను ఓ స్త్రీని, భార్యని, ఇద్దరు పిల్లలకు తల్లిని. నా స్టైల్‌ను ప్రతిబింబించే దుస్తులు ధరించడాన్ని నేను ఆస్వాదిస్తా. నేను ఓ తల్లిగా ప్రవర్తించడంలేదని కొందరు ఆరోపిస్తున్నారు. తల్లికావడం అంటే మనల్ని మనం వదులుకోవడమా?'' ''నా భర్త, పిల్లలు నన్ను ప్రేమిస్తున్నారు. వారెప్పుడూ నన్ను జడ్జ్ చేయలేదు. నాకు సపోర్ట్ చేస్తారు. అది చాలు. విశ్వాసం, దయ, గౌరవం ఉన్న మహిళను (తనను ఉద్దేశించి) చూస్తూ నా పిల్లలు పెరుగుతున్నారు. బోల్డ్‌గా ఉండటమంటే అగౌరవంగా ప్రవర్తిస్తున్నట్టు కాదు. నేను ఇష్టపడే విధంగా దుస్తులు ధరిస్తున్నానంటే నేను నా విలువలను కోల్పోయానని కాదు'' అని తనను విమర్శించిన వారికి సమాధానంగా చెప్పారు.




# నం.1 పదిలం




భారత ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ప్రపంచ ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకున్నాడు. ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్టులో అజేయ సెంచరీతో అదరగొట్టిన జడేజా.. ఐసీసీ టెస్టు ఆల్‌రౌండర్ల జాబితాలో నంబర్‌వన్ ర్యాంకును నిలబెట్టుకున్నాడు. మరో సెంచరీ హీరో వాషింగ్టన్ సుందర్ 8 స్థానాలు మెరుగై 13వ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో రిషబ్ పంత్ 7, యశస్వి జైశ్వాల్ 8, శుభ్‌మన్ గిల్ 9వ స్థానాల్లో కొనసాగుతున్నారు. బౌలింగ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా నంబర్‌వన్ ర్యాంకును నిలబెట్టుకున్నాడు. రవీంద్ర జడేజా 14వ స్థానంలో ఉన్నాడు. టీ20 బ్యాటింగ్‌లో అభిషేక్‌శర్మ తన కెరీర్‌లో తొలిసారిగా నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. ట్రావిస్ హెడ్ (ఆస్ట్రేలియా) ఒక ర్యాంకు కోల్పోయి రెండో స్థానానికి పడిపోయాడు. తిలక్‌వర్మ 3, సూర్యకుమార్ యాదవ్ 6, యశస్వి జైశ్వాల్ 11వ స్థానాల్లో ఉన్నారు.

# అది ఫైనల్ అయినా సరే.. బహిష్కరించేవాళ్లమే: ఇండియా ఛాంపియన్స్!

పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌తో ఏ స్థాయిలోనూ క్రికెట్ ఆడకూడదని టీమ్‌ఇండియా మాజీలు గట్టిగా చెప్పారు. అయితే, వరల్డ్ ఛాంపియన్‌షిప్ లెజెండ్స్ టోర్నీలో పాక్‌తో రెండు మ్యాచుల్లో తలపడే పరిస్థితి ఎదురైంది. ఒకటి లీగ్ స్టేజ్‌లో కాగా.. రెండోది సెమీస్. ఇండియా ఛాంపియన్స్ మాత్రం నిస్సంకోచంగా పాక్‌తో మ్యాచ్‌లను రద్దు చేసుకుంది. భారత్ సెమీస్‌ను బహిష్కరించడంతో పాక్ ఫైనల్‌కు చేరుకుంది. ఈక్రమంలో తాము ఒకవేళ టైటిల్ పోరుకు అర్హత సాధించి అక్కడా పాక్ ప్రత్యర్థిగా వచ్చినా ఇదే నిర్ణయం తీసుకొనేవాళ్లమని ఇండియా ఛాంపియన్స్ ప్లేయర్లు పేర్కొన్నారు. ''మేం పాకిస్థాన్‌తో ఆడటం లేదు. మాకు ఎప్పుడైనా సరే దేశం ముఖ్యం. నేషన్ కోసం ఇలాంటి నిర్ణయాలు తీసుకొనేందుకు సంకోచించం. భారత జట్టు సభ్యులుగా మేం ఎప్పుడూ గర్వపడుతూనే ఉంటాం. ఎలాంటి పరిస్థితుల్లోనూ మా దేశాన్ని ఎప్పటికీ నిరాశపరచం. మేం సెమీస్‌కు చేరుకున్న తర్వాత మ్యాచ్‌ను రద్దు చేసుకున్నాం. ఒకవేళ ఫైనల్‌కు చేరి అక్కడా పాక్ ప్రత్యర్థిగా ఎదురైనా సరే ఇదే నిర్ణయానికి కట్టుబడి ఉంటాం. మేమంతా ఒకే మాటపై నిలబడతాం'' అని ఇండియా ఛాంపియన్స్ ఆటగాడొకరు తెలిపారు.

**ఇప్పుడు ఇక ఆసియా కప్‌పై..**

మాజీ క్రికెటర్లే పాకిస్థాన్‌తో మ్యాచ్‌ను రద్దు చేసుకోవడంతో.. ఇప్పుడు అందరి దృష్టి ఆసియా కప్‌పై పడింది. యూఏఈ వేదికగా ఆసియా కప్ జరగనుందని ఇప్పటికే ఏసీసీ వెల్లడించిన సంగతి తెలిసిందే. టీమ్‌ఇండియా ఎలా అంగీకరించిందని విమర్శలూ వచ్చాయి. ఇప్పుడు డబ్ల్యూసీఎల్‌లో మ్యాచ్‌లను రద్దు చేసుకోవడంతో.. ఆసియా కప్‌లోనూ భారత్ పాల్గొనవద్దనే డిమాండ్లు ఎక్కువయ్యాయి. ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తున్న పాకిస్థాన్‌తో ఎలాంటి క్రీడా సంబంధాలు పెట్టుకోవద్దని సూచనలు చేశారు. మరి బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. ఎందుకంటే కేంద్ర మంత్రి ఒకసారి తాము ఐసీసీ టోర్నీలకు ఎలాంటి అభ్యంతరం చెప్పమని అన్నారు. అయితే, భారత అభిమానులు మాత్రం అసలు పాక్‌తో ఆడొద్దని కోరుతున్నారు. ఒకవేళ ఆసియా కప్ రద్దు అయితే ఆ ప్రభావం వచ్చే ఏడాది పొట్టి కప్ పైనా పడే ప్రమాదం లేకపోలేదు. అప్పుడు ఆర్థికంగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మరిన్ని కష్టాలను ఎదుర్కోవాల్సిందే.




PRINTED PUBLISHED,OWNED BY G.THIRUPATHI,PRINTED AT SRK PRINTERS (V)KOKKERAKUNTA (M)RAMADUGU (D)KARIMNAGAR 505001.TELANGANA, PUBLISHED FROM H.NO 10-6-219, KISAN NAGAR,KARIMNAGAR 505001,TELANGANA.RNI NO TEL TEL/2016/69862, EDITOR:BANDARI MARUTHI.

# స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లకు సిద్ధం కావాలి

- జీఎం (పర్సనల్) వెల్ఫేర్ కిరణ్ కుమార్
- నిర్వహణ ఏర్పాట్లపై దిశా నిర్దేశం



**జనం పవర్, భద్రాద్రి కొత్తగూడెం, జూలై 31:** సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు నిర్వహించ తలపెట్టిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ సెంట్రల్ వేడుకల నిర్వహణకు కావలసిన ఏర్పాట్లపై సింగరేణి జిఎం(పర్సనల్)వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ సి జి.వి.కిరణ్ కుమార్ గురువారం సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం పర్సనల్ వెల్ఫేర్ ఛాంబర్ నందు కార్పొరేట్ ఏరియా సెక్యూరిటీ సివిల్ ట్రాన్స్పోర్ట్ ఫైనాన్స్ మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ జి.వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవ సెంట్రల్ వేడుకలు జరుపుకొనుటకు కావలసిన ఏర్పాట్లను చేయాలని సంబంధిత కార్పొరేట్ ఏరియా సెక్యూరిటీ సివిల్ ట్రాన్స్పోర్ట్ ఫైనాన్స్ మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులను ఆదేశించారు. సింగరేణి పాఠశాలల కళాశాలల విధ్యార్థులు సింగరేణీయులు వారి కుటుంబ సభ్యులు పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేసి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. హెడ్ ఆఫీస్‌ను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు, జిఎం(ఈ అండ్ ఎం) ఎం.రామనాథం, ఏజిఎం(ఈ అండ్ఎం) పి.రాజీవ్ కుమార్, డిజిఎం(పర్సనల్)లు కేసా నారాయణరావు, కే.అజయ్ కుమార్, బి.శివ కేశవరావు, ముకుంద సత్యనారాయణ, ఏసిఎంఓ ఎం.ఉషా, డిజిఎం(ఎఫ్ అండ్ ఏ) దామోదర్, ఎస్ ఈ(ఈ అండ్ఎం) రామ శేషయ్య, డివైపిఎంలు కే.సునీల్ కుమార్, కే.శివ కుమార్, జి.కే.కిరణ్ కుమార్, సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్, ఎస్ఈ(సివిల్) పి.రాజేంద్ర ప్రసాద్, మేనేజర్ (ఫారెస్ట్రీ) ఆర్‌బి డేవిడ్ అభిలాష్, ఏఈ(సివిల్) బి.క్రాంతి, జూనియర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ డి.నారాయణ రెడ్డి, వెల్ఫేర్ పిఏ వర ప్రసాద్, ఇతర పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు ఇవ్వరా?

- తక్షణమే కార్మికులకు అమలు చేయాలి
- సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం




**జనం పవర్, భద్రాద్రి కొత్తగూడెం, జూలై 31:** సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలను తక్షణమే అమలు చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం డిమాండ్ డిమాండ్ చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. గురువారం రుద్రంపూర్ సిఎస్‌పిలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఫిట్ సెక్రటరీ నర్సింగరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి వేజ్ బోర్డు సభ్యులు పి.మాధవ నాయక్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యులు టీఎస్.పవన్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. సింగరేణిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియాలో అమలులో ఉన్న హైపవర్ కమిటీ వేతనాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కోల్ ఇండియాలో అన్‌స్కిల్డ్ కార్మికుడికి రూ.1285, సెమిస్కిల్డ్‌కు రూ.1317, స్కిల్డ్ కార్మికుడికి రూ.1383 చొప్పున రోజువారీ వేతనాలు చెల్లిస్తుండగా తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కేవలం రూ.480 మాత్రమే చెల్లించడమన్నది గంభీరమైన శ్రమదోపిడీని సూచిస్తోందని విమర్శించారు. గత 12 ఏళ్లుగా కనీస వేతనాల చట్టానికి సవరణ జరగకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోందని ఇది 1975 నాటికి పరిశ్రమల జాతీయాకరణకు ముందు జరిగిన శ్రమదోపిడీని తలపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు కూడా సంస్థ ఉత్పత్తి లాభాలలో ప్రధాన పాత్ర పోషిస్తున్నందున వార్షిక బోనస్, కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయాలు, వార్షిక సెలవులు, గ్రాచ్యుటీ ఇతర సామాజిక భద్రతల విధానాలు అందించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. అదే విధంగా సింగరేణిలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను మరమ్మతులు చేసి అవి ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో మొగిలిపాక రవి, ఉట్ల గణేష్, సంగం చంద్ర, రాజమౌళి, అలీ ప్రకాష్, శ్యామ్లాల్, ఇనపనూరి నాగేశ్వరరావు, రాకేష్, సింగారి శ్రీనివాస్, వీరవసంత్, కొండేటి నరసయ్య పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్య కోర్సులలో శిక్షణ

**జనం పవర్, కరీంనగర్, జూలై, 31:** స్థానిక రాంనగర్ లోని వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో కంప్యూటర్, బ్యూటీషియన్, డొమెస్టిక్ ఎలక్ట్రీషియన్, సీసీటీవీ ఇన్స్టలేషన్ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి తెలిపారు. ఆసక్తి గల యువతీ,యువకులు వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఏడవ తరగతి ఆపై విద్యార్హతలు కలిగి 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు, పురుషులు, స్త్రీలు శిక్షణకు అర్హులని తెలియజేశారు. శిక్షణ మూడు నెలలపాటు కొనసాగుతుందని, అనంతరం సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరుగుతుందని చెప్పారు. కంప్యూటర్ (ఎంఎస్ ఆఫీస్) రూ.1000, బ్యూటీషియన్ - రూ.1500, డొమెస్టిక్ ఎలక్ట్రీషియన్ రూ.2500, సీసీటీవీ ఇన్స్‌లేషన్ కి రూ.2500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని యువజన ,క్రీడాశాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు. వివరాల కోసం కింది నెంబర్లలో 9949850360, 9059534468, 6281120570 సంప్రదించాలని సూచించారు.

## 'సహకార సంఘాలు స్వయం ప్రతిపత్తి సాధించాలి'

**జనం పవర్, కరీంనగర్, జూలై 31:** సహకార సంఘాలు స్వయం సమృద్ధి సాధించాలని రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ డా. సుబ్బారాయుడు ఆకాంక్షించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ 18వ వార్షిక సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గురువారం స్థానిక ఇందిరా గార్డెన్స్ లో గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. ఎన్. లింగారెడ్డి అధ్యక్షతన వార్షిక సర్వసభ్య సమావేశం జరిగింది. సహకార యూనియన్ కు సంబంధించి 2019 నుండి 2024 సంవత్సరం వరకు ఆడిట్ నివేదికల సమర్పణ, ఉమ్మడి సంఘం నుండి కొత్త జిల్లాల విభజన తదితర అంశాలపై సర్వసభ్య సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా పశువైద్యాధికారి డా. సుధాకర్ మాట్లాడుతూ సంఘాలు సొంత వ్యాపార అవకాశాలను ఏర్పాటుచేసుకుని లబ్ధి పొందాలని సూచించారు. సహకార యూనియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. ఎన్. లింగారెడ్డి మాట్లాడుతూ సంఘాలు స్వతంత్రంగా, నూతన కార్యక్రమాలు చేపట్టి, అభివృద్ధికి బాటలు వేసుకోవాలని అన్నారు. కొత్త జిల్లాలలో సంఘాల ఏర్పాటుకు అన్ని చర్యలు పూర్తి చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల యూనియన్ సిరిసిల్ల జిల్లా శాఖ అధికారి డా. రవీందర్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా శాఖ అధికారి డా. శంకర్, ఉప సంచాలకులు డా. రవికుమార్ , అసిస్టెంట్ డైరెక్టర్లు డా. శ్రీధర్, డా. బాల కిషన్, డా.వాణిశ్రీ పాల్గొన్నారు.

# డైవర్షన్ పాలిటిక్స్ చేసేది కాంగ్రెస్సే

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి
- హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద 4న నిరాహార దీక్షలు
- తెలంగాణ జాగృతి భద్రాద్రి జిల్లా నాయకుడు డి.వీరన్న




**జనం పవర్, భద్రాద్రి కొత్తగూడెం, జులై 31:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద తెలంగాణ జాగృతి వ్యవస్థాప అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఈనెల 4వ నుండి 6వ తేదీ వరకు నిర్వహించబోతున్న నిరాహార దీక్షను విజయవంతం చేయాలని తెలంగాణ జాగృతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు డి.వీరన్న పిలుపునిచ్చారు. గురువారం స్థానిక శ్రీకృష్ణ ఇన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ రాజ్య స్థాపన కోసం కవిత దీక్షను మొదలు పెడుతుందన్నారు. ఉన్న పార్టీలలో డైవర్షన్ పార్టీగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. బిజెపి కాంగ్రెస్ డ్రామాలాడుతూ బీసీలకు అన్యాయం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. బీసీలను దేశంలో మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. విద్యా ఉపాధి రంగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అగ్ర కులాల అభివృద్ధి కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. రాష్ట్రంలో అన్ని పార్టీలు మద్దతు ఇచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వానికి రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం ఉన్నా కేంద్రం చేతిలో పెట్టిందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని ఢిల్లీలో సైతం తన వాణిని వినిపించిన నాయకురాలు కవిత అన్నారు. రాష్ట్రంలో ఉన్న 33 జిల్లాలో 23 జిల్లాలలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాయని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 80 కులాలతో ఇందిరా పార్క్ వద్ద పెద్ద ఎత్తున బీసీలకు మద్దతుగా దీక్షలో పాల్గొంటున్నారని తెలిపారు. తెలంగాణలో 56 శాతం ఉన్న బీసీలను వెనకబడే విధంగా కాంగ్రెస్ పార్టీ చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల సమస్యలు పరిష్కరించడానికి జరగబోయే నిరాహార దీక్షలో సమస్యల పరిష్కారానికి నిరాహార దీక్ష వేదికగా ఉంటుందన్నారు. కవిత బీసీ కులం కాకపోయినా ప్రతి కుల సంఘాలకు మద్దతు నిలుస్తుందని పేర్కొన్నారు. పోరాటంలో భాగంగా బీసీలకు రిజర్వేషన్ కోసం ఒక రాజకీయ నాయకురాలుగా మద్దతు తెలపడానికి ఉద్యమం మొదలుపెట్టిందన్నారు. అంగన్వాడీ ఆశా స్కీం వర్కర్ల సంక్షేమ కోసం కృషి చేసిన ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. పంచాయతీ సర్పంచ్ మొదలు అన్ని కుల సంఘాలు, కాంగ్రెస్ బీజేపీ యేతర రాజకీయ పార్టీలు కవిత 72 గంటల నిరాహార దీక్షకు సంపూర్ణ మద్దతు పలికినట్లు తెలిపారు. జరగబోయే నిరాహార దీక్షలకు బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని దీక్షను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పవన్ నాయక్, లకావత్ సురేష్, బండారి పృథ్వీరాజ్, మాలోత్ రాజేందర్ నాయక్, రాయల రమణయ్య, ఆమెడ రేణుక, ప్రవీణ్, బండారి ప్రవళిక పాల్గొన్నారు.

## ఐటిఐకి సొంత భవనం మంజూరు చేయాలి




**జనం పవర్, జన్నారం, జూలై 31:** జన్నారం మండలంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల కి సొంత భవనం మంజూరు చేయాలని పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి ప్రభంజనం డిమాండ్ చేశారు. జన్నారంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాలకి సొంత భవనాన్ని మంజూరు చేయాలని అలాగే ప్రస్తుతం నడుస్తున్న ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే సమస్యలను పరిష్కరించాలని పి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి ప్రభంజనం కోరారు. ఐటిఐ కళాశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించిన అనంతరం ప్రభంజనం మాట్లాడుతూ ప్రస్తుతం నడుస్తున్న కళాశాలలో చుట్టు ప్రహరీ లేక పాములు, చుట్టుపక్కల తిరుగుతున్నాయని, అలాగే విద్యార్థులకు మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని అధికారులు వెంటనే ఐటిఐ కాలేజీలో మౌలిక వసతులు కల్పించి సొంత భవనాన్ని మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల డిప్యూటేషన్‌పై విద్యార్థుల ఆందోళన



**జనం పవర్, భైంసా, జూలై 31:** కుంటల మండలంలోని కల్లూరు గ్రామంలో జెడ్పీఎస్ఎస్ పాఠశాల నుండి ఇద్దరు ఉపాధ్యాయులు డిప్యూటేషన్ పై వేరే గ్రామానికి పంపించడాన్ని నిరసిస్తూ విద్యార్థులు వారి తల్లిదండ్రులు జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. పాఠశాలలకు తాళాలు వేసి నిరసన తెలియజేశారు. ఉపాధ్యాయుల బద్రి వల్ల విద్యార్థులు చదువులకు ఆటకం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటేషన్ ను రద్దుచేసి ఉపాధ్యాయులను తిరిగి మా పాఠశాలకు పంపాలని డిమాండ్ చేశారు. ప్రధాన ఉపాధ్యాయులు వచ్చి అధికారులకు ఈ విషయం తెలియజేసి వివరిస్తాను చెప్పడంతో విద్యార్థులు ఆందోళన విరమించి పాఠశాలలు బయలుదేరారు.

## రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలి



**జనం పవర్, భైంసా, జూలై 31:** రైతులకు ఎరువుల పంపిణీలు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఏడిఏ వీణ సూచించారు. గురువారం కుబీర్ లోని పిఎసిఎస్ కార్యాలయాన్ని ఆకస్మితంగా సందర్శించారు. పలు రికార్డులను పరిశీలించారు. గోదాము పరిశీలించి యూరియా, డిఏపి బస్తాల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు సరిపడా యూరియా బస్తాలను తెప్పించుకోవాలని గ్రామ సెక్రటరీ కి తెలిపారు. రైతు కార్యాలయానికి రాకముందే అధికారులు వచ్చి ఉండాలి. అధికారులు సమయపాలన పాటించి రైతులకు అన్ని విధాల సహకరించగలరని వివరించారు. తనిఖీ విభాగంలో ఏవో సారిక, పిఎసిఎస్ సెక్రటరీ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్‌కు తరలిరావాలి

**జనం పవర్, మంచిర్యాల, జూలై 31:** నంగరా భేరి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర స్థాయి సమావేశం కి బయలుదేరిన లంబాడా నాయకులు. మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు భూక్య రాజ్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా నుండి అన్ని మండలం అధ్యక్షులు, మండలం బాడీ నాయకులు అధిక సంఖ్యలో హైదరాబాద్ కి తరలివెళ్తున్నట్టు తెలిపారు, ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ నంగరా భేరి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర స్థాయి జనరల్ బాడీ సమావేశం కి మంచిర్యాల జిల్లా నుండి భారీ సంఖ్యలో బయలుదేరు తున్నమ్మని తెలిపారు బంజారా జాతి యువతి యువకుల అందించ వలసిన ఉపాధి కల్పన లో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని గిరిజన గ్రామంలో బంజారా లంబాడి లపై అటవీ శాఖ అధికారులు తప్పుడు కేసులు పేటి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిం చారు. ఇకనైనా ఆపదలో ఉన్న గిరిజనులు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర జెనరల్ సెక్రటరీ భూక్య రాజేష్ నాయక్ మంచిర్యాల జిల్లా యువత అధ్యక్షులు భూక్య రవి నాయక్ సెక్రటరీ ఎంపీటీసీ నాగవత్ శ్రీనివాస్ చెన్నూర్ భూక్య బలరాం శ్రీనివాస్ శ్రీనివాస్ విజయరాజ్ నియోజకవర్గం అధ్యక్షులు ఆలోత్ ప్రవీణ్ నాయక్ పున్నం నాయక్ గుగ్లోత్ బాపు నాయక్ భూక్య నవీన్ నాయక్ జరుపుల రమేష్ నాయక్ తదితరులు తరిలివెళ్లారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**జనం పవర్, భైంసా, జూలై 31:** రోగులకు ఎల్లవేళలు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీడీవో దేవేందర్ రెడ్డి సూచించారు. గురువారం బాసర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిత తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి రోగులకు అడిగి తెలుసుకున్నారు. స్టాఫ్ అటెండెన్స్ ఓపి రిజిస్టర్లను, పలు రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. హాస్పిటల్ వచ్చిన ప్రతి రోగికి ప్రశాంతంగా పరీక్షించి తగిన మందులు ఇచ్చి సలహా సూచనలు ఇవ్వాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు సూచించారు. బాసర మండలం లోని ప్రతి గ్రామాల్లో వైద్య క్యాంపులు నిర్వహించాలని వైద్యులకు ఎంపీడీవో తెలిపారు.

**ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మల పనులను వేగంగా పూర్తి చేయాలని ఎంపీటీవో దేవేందర్ సూచించారు. బాసర మండలంలోని లబ్ది గ్రామం పంచాయతీలో ఆయన సందర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. సీజనల్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని లాబ్ది గ్రామ సెక్రెటరీకి సూచించారు. వెంటనే అందుబాటులో ఉన్న యుపిఎస్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసి, మధ్యాహ్నా భోజనం రుచుగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. వంటశాల, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**జనం పవర్, కేశవపట్నం, జూలై 31:** చికిత్స పొందుతూ ఓ యువకుడు మొలంగూర్ గ్రామంలో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. కేశవపట్నం ఎస్ఐ కట్కూరి శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన గూళ్ళ శ్రీకాంత్ అనే యువకుడు పెళ్లి సంబంధాలు రావడంలేదని మనస్థాపానికి గురై ఈ నెల 30న గ్రామ శివారులో గడ్డి మందు తాగాడు.. గమనించిన గ్రామస్తులు, కుటుంబ సభ్యులు చికిత్స కోసం జమ్మికుంట ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. శ్రీకాంత్ పరిస్థితి విషమించి గురువారం మధ్యాహ్నాం మృతి చెందినట్లు మృతుడి తండ్రి గూళ్ళ శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నవోదయలో ఖోఖో విజేతలకు
# బహుమతుల పంపిణీ



**చొప్పదండి, జూలై 31:** చొప్పదండిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో నవోదయ విద్యాలయసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన 33వ "రీజనల్ లెవెల్ ఖోఖో మీట్"ముగింపు వేడుకలు గురువారం జరిగాయి. ఈ వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ నెల 29 నుండి మూడు రోజులపాటు జరిగిన ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాలలో ఉన్న నవోదయ విద్యాలయాలకు చెందిన 489 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఓవరాల్ ఛాంపియన్ గా బీదర్ నవోదయ టీం నిలిచింది. వివిధ విభాగాల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన కలెక్టర్ మాట్లాడుతూ నవోదయ విద్యాలయాలు చదువుతో పాటు విభిన్న రంగాలు, క్రీడలలో శిక్షణ ఇస్తున్నాయని, విద్యార్థులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శన, ఎన్సీసీ కేడేట్ల పరేడ్ ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో నవోదయ విద్యాలయం ప్రిన్సిపల్ పి.మంగతాయారు, చొప్పదండి తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, నవోదయ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు

# 'గురుకులాల్లో సమస్యలు పరిష్కరించాలి'

**జనం పవర్, గోదావరిఖని టౌన్, జూలై 31:** గురుకులల్లో సమస్యలు పరిష్కరించాలని దళిత సంఘాల జిల్లా అధ్యక్షుడు చిలుక ప్రసాద్ అన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత కానీ ఏనాడు గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు రోడ్లపైకి వచ్చి నిరసన చేసిన సందర్భాలు లేవు. ప్రస్తుత ప్రభుత్వంలో మాకు ఆహారం సరిగా పెట్టడం లేదు, నాణ్యమైన భోజనం లేకపోయేసరికి వివిధ రకాల జబ్బులతో నరక యాత్రన అనుభవిస్తున్నామని మరో ప్రాంతంలో విషపూరిత ఆహార తిని చనిపోయిన విద్యార్థులు ఉన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి పాదయాత్ర చేస్తున్న కమంలో గురుకుల పాఠశాలను సందర్శించాలని, పేద పిల్లలకు న్యాయం చేకూర్చాలని దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు కోరారు.

# యుఎస్‌పీసీ ధర్నా వాయిదా

**జనం పవర్, జమ్మికుంట, జూలై 31:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యుఎస్‌పీసీ జిల్లా కేంద్రాలలో కలెక్టరేట్ వద్ద ఆగస్ట్ ఒకటిన నిర్వహించాల్సిన ధర్నాను అనివార్య కారణాల వల్ల ఆగస్ట్ 5కు వాయిదా వేయబడిందనీ, ధర్నాలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, జమ్మికుంట మండల డీటీఎఫ్ అధ్యక్షులు బి వేణుమాధవ్, ప్రధాన కార్యదర్శి వి రాజేందర్‌లు తెలిపారు.

# అంగన్వాడీ టీచర్, సూపర్ వైజర్ సస్పెన్షన్

## గంగాధర సీడీపీవోకు షోకాజ్ నోటీస్ జారీ

**జనం పవర్, కరీంనగర్, జూలై 31:** విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అంగన్వాడీ టీచర్, సూపర్వైజర్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు జారీ చేశారు. గంగాధర సిడిపిఓ నర్సింగారాణికి షోకాజ్ నోటీస్ ఇచ్చారు. బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చొప్పదండి మండలం రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. నిరుపయోగంగా ఉన్న అంగన్వాడీ కేంద్రం గదిలో ఆట వస్తువులు ఉంచి తాళం వేయడం, పిల్లలు ఉపయోగించే వాష్ రూములకు పనివేళల్లో తాళం వేసి ఉంచడం, పిల్లల హాజరు తక్కువగా నమోదవడం, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి కారణాలవల్ల రుక్మాపూర్ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న వి. స్వరూపను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించాల్సిన సూపర్వైజర్ కే.శశికుమారిని విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం, పర్యవేక్షణ లోపం కారణంగా సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. అదేవిధంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ లోపం కారణంగా గంగాధర ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ నర్సింగారాణికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే, పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అంగన్వాడీ టీచర్లు, పర్యవేక్షకులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# ఓట్ల కోసం వస్తే తరిమి కొట్టాలి

## జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి

**జనం పవర్, వనపర్తి, జూలై 31:** బీజేపీ వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఐదో వార్డు వశ్యానాయక్, ముందరి తండాలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై వార్డులో పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం జిల్లా ఉపా ధ్యక్షులు ఏ సీతా రాములు,జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్ది రాజు, జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపీనాథ్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు జంగం సురేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సూగురు రాములు, నవీన్ కుమార్, రాయన్న సాగర్, యువమోర్చా పట్టణ అధ్యక్షులు రాజు, ఉందే కోటి అంజి, శ్రీకాంత్, చందు వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద కాలువ సమస్య పరిష్కరించాలని
# ఆమరణ నిరాహార దీక్ష

**జనం పవర్, జమ్మికుంట, జూలై 31:** జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ వరద ముంపుకు గురి కాకుండా నిర్మాణ పనులను చేపట్టాలని వార్డు మాజీ కౌన్సిలర్ తుడి రవిచందర్ రెడ్డి గురువారం సాయిబాబా ఆలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్నారు. ఈ దీక్షకు కాలనీవాసులు, బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. దీక్ష స్థలానికి చేరుకున్న మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ వరద కాలువ సమస్య పరిష్కారించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు వెంకట్ రెడ్డి, నసీరుద్దీన్, మల్లా రెడ్డి, సారంగపాణి, కొమరారెడ్డి పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయ పనులు త్వరగా పూర్తిచేయాలి

## ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**జనం పవర్, వరంగల్, జూలై 31:** వరంగల్ జిల్లా ప్రజల సౌకర్యార్థం నత్తనడకన సాగుతున్న జిల్లా కలెక్టరేట్ సముదాయ పనులను వేగవంతం చేసి త్వరితగతిన ప్రారంభించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. గురువారం ఎంసీపీఐయు వరంగల్ జిల్లా ప్రతినిధి బృందం అజాంజాహి మిల్ గ్రౌండ్లో నిర్మిస్తున్న వరంగల్ జిల్లా కేంద్ర కార్యాలయ నిర్మాణ పనులను సందర్శించి పరిశీలించింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ.. జిల్లాల విభజన జరిగి అనేక సంవత్సరాలు గడుస్తున్నా వరంగల్ జిల్లా ప్రజలకు జిల్లా కార్యాలయాలు సొంత జిల్లాలో లేకపోవడం ఎంతో అసౌకర్యాన్ని గురి చేస్తున్నదని, పరిపాలన సౌకర్యార్థం అధికార యంత్రాంగాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు జిల్లాలు ఏర్పాటు చేసినట్లు ప్రకటించిన వరంగల్ జిల్లా ప్రజలకు మాత్రం ఒరిగింది శూన్యమని పైగా పక్క జిల్లా అయిన హన్మకొండ జిల్లాలోనే కలెక్టర్ కార్యాలయం ఇతర ఆఫీసులు ఉండడం అన్యాయం అన్నారు. గత ప్రభుత్వం కానీ ప్రస్తుత ప్రభుత్వం గానీ చిత్తశుద్ధి ప్రదర్శించడం జరగటం లేదని, జిల్లా కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనులను ప్రారంభించి మూడు సంవత్సరాలు కావస్తున్న పనులు నత్తనడకన నడుస్తున్నాయని పనుల్లో నాణ్యత లోపం కనబడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రయోజనాలను అవసరాలను గుర్తించకుండా స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం వరంగల్ జిల్లా ప్రజలను బలి పశువులను చేస్తున్నారని అభివృద్ధిలో చాలా వెనుకబడి పోయిందని రాష్ట్రానికి వరంగల్ నగరాన్ని రెండో రాజధానిగా చేస్తామని చెప్పిన పాలకులు అది విస్మరించి కనీ సం జిల్లా కలెక్టర్ కార్యాలయం సైతం సకాలంలో పూర్తి చేయకపోవడం విడ్డూ రంగా ఉందన్నారు. ఇప్పటికైనా జిల్లాలో ఉన్న మంత్రి, ఎమ్మెల్యేలు తక్షణమే పట్టించుకోని జిల్లా కేంద్ర కార్యాలయాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టి క్షేత్రస్థాయిలో నాణ్యమైన పనులు జరిగే విధంగా అధికార యంత్రాంగాన్ని పురమాయించాలని డిమాండ్ చేశారు. ఎంతో చారిత్రాత్మకమైన నగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి బాటలు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్, నగర కార్యదర్శి మాలోత్ సాగర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుంచు జగదీశ్వర్, ముక్కెర రామస్వామి, జిల్లా నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్, మల్లికార్జున్, ఐతమ్ నాగేష్, గణిపాక ఓదేలు, తాటికాయల రత్నం, నగర నాయకులు మహమ్మద్ మెహబూబ్ పాష తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

**జనం పవర్, పరకాల, జూలై 31:** పర కాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల మున్సిపాలి టీ అభివృద్ధి పనులపై సంబంధిత అధి కారులతో పరకాల శాసనసభ్యులు రేవూ రి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వ హించారు. పలు అభివృద్ధి పనుల అంశా లపై అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, సకాలంలో వాణిజ్య పన్నుల వ సూలు చేయాలని అన్నారు. భారీగా ఇంటి పన్ను, నల్ల బిల్లులు బకాయి ఉన్న వాటిని తప్పనిసరిగా వసూలు చేయాలని అన్నా రు. ట్రేడ్ లైసెన్స్‌లు నిబంధనల మేరకు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్యం, పట్టణ ప్రగతి పనులపై, వాటర్ సప్లై, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు, టాక్స్ కలెక్షన్, తదితర అంశాలపై చర్చించారు. అభివృద్ధి కార్యక్రమాలను పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుష్మ , పబ్లిక్ హెల్త్ ఈఈ సుచరణ్ ,ఏ ఈ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# 'మత్తు పదార్థాల అక్రమ రవాణా అరికట్టాలి'



**జనం పవర్, సిద్దిపేట, జూలై 31:** మత్తు పదార్థాలు అక్రమ రవాణా అరికట్టాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి అన్నారు గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో రోడ్డు భద్రత కమిటీ, మత్తు పదార్థాల వినియోగ నివారణకు సంబంధించి అన్ని శాఖలఅధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రాజీవ్ రహదారి వెంబడి అతి ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్న కొన్ని బ్లాక్ స్పాట్‌లో గుర్తించిన ఎడల వాటికి సంబం ధిం చిన ఎస్టిమేట్ వేసి అన్ని డాక్యుమెంట్లు తయారుచేసి తన వద్దకు తీసుకురావాలని ఆర్అండ్ బి ఇంజనీరింగ్ అధికా రులకు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు రోడ్లపై రావడం మూలంగా వాహనదారులకు అడ్డుగా ఉన్నందున వాటిని తొలగించాల్సిందిగా, అనధికార కట్టింగ్స్ మూసివేయాలని, వివిధ గ్రామాల నుండి రాజు రహదారి కలిసే ప్రాంతంలో జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు, క్లోనింగ్, చౌరస్తాలలో బ్లీంకింగ్ లైట్స్ అమర్చాలని హెచ్ కె ఆర్ అధికారులకు తెలిపారు. జిల్లాలో మత్తు పదార్థాల అక్రమ రవాణా అరికట్టడానికి అందరూ అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రెగ్యులర్గా ధాబాలు, వివిధ పరిశ్రమలు, ఇటుక భట్టీలు పలు ప్రాంతాల్లో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన లేబర్ మత్తు పదార్థాలు వాడకుండా మరియు అక్రమ రవాణా చేయకుండా తరచూ పర్యవక్షణ చేయాలని పోలీస్ మరియు ఎక్సైజ్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో ఏసీపీలు రవీందర్ రెడ్డి, సదానందం, నర్సింలు, ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస మూర్తి, ఆర్ అండ్ బి డిఈ వెంకటేశం, డిఎం అండ్ హెచ్ ఓ ధనరాజ్, డీఏవో స్వరూప రాణి, డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, డి డబ్ల్యు ఓ లక్ష్మీకాంత్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ, నేషనల్ హైవే-హెచ్ కె ఆర్ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చందన బ్రదర్స్ ఫ్యాక్టరీ ఎదుట ధర్నా



**జనం పవర్, వనపర్తి, జూలై 31:** వనపర్తి జిల్లా కేంద్రం లోని చందనా బ్రదర్స్ లో అక్రమంగా ఎలాంటి ప్రకటన లేకుండా ఉద్యోగస్తులను 9 మందిని తీసివేయడాన్నీ ఖండిస్తూ గురువారం అఖిలపక్ష ఐక్యవేదిక, ప్రజా సంఘాలు, పలు పార్టీలు కలిసి చందన బ్రదర్స్ వస్త్ర మందిర్ ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఐక్య వేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, బిజెపి నాయకులు మధు, సిపిఐ నాయకులు గోపాలకృష్ణ, రమేష్ సిపిఎం నాయకులు రాజు, పరమేశ్వర చారి, సిఐటియు నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు చిన్న జిల్లాలను స్థావరాలు చేసుకొని కార్పొరేట్ సంస్థలను నెలకొల్పి స్థానిక పేద కార్మికులను పెట్టుకుని చాలీచాలని జీతం ఇస్తూ పని గంటలు ఎక్కువగా పెడుతూ లక్షల లక్షల టార్గెట్ గిరాకీ కావాలని ఒత్తిడి చేస్తూ వేధిస్తున్నారు. అలాగే లేబర్ చట్టాలను తుంగలో తొక్కి వారికి అన్యాయం చేస్తున్నందున అన్ని పక్షాలు కార్మికుల వెంట ఉంటూ వారికి న్యాయం చేసే విధంగా పోరాడుతున్నామని ఇంకొక సారి ఇలా జరిగితే మీ కార్పొరేట్ సంస్థలను ఎవరు కాపాడలేరని హెచ్చరించారు. తొలగించిన కార్మికులను తీసుకునే వరకు అలాగే వారిపై ఎలాంటి కక్ష సాధింపులు చేయకుండా ఉండేందుకు యాజమాన్యాలు. స్వ దస్తూరితో లేఖల ఇవ్వాలని డిమాండ్లతో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో అవినీతి పెరిగిపోతుంది

**జనం పవర్, సిద్దిపేట జిల్లా, జూలై 31:** అవినీతికి కేరాఫ్‌గా సిద్దిపేట మున్సిపల్ లో జరుగుతుందని కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం, బీఆర్ఎస్ నాయకుడు ఉదర మణిదీప్ రెడ్డి ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ మున్సిపల్ చట్టంలోని నిబంధనలు అడ్డు పెట్టుకొని చెక్‌ల రూపేనా ప్రజా ధనాన్ని పెద్ద ఎత్తున దారి మళ్లించాడని మండిపడ్డారు. కమిషనర్ అవినీతి పై పూర్తి స్థాయిలో విచారణ జరిపి దుర్వినియోగం చేసిన డబ్బుల రికవరీ తో పాటుగా విధుల నుంచి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు.

# దాతల పాత్ర మరువలేనిది

**జనం పవర్, సిద్దిపేట జిల్లా, జూలై 31:** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో దాతల పాత్ర మరువలేనిదని జిల్లా సెక్టోరియల్ అధికారి రామస్వామి అన్నారు. గురువారం నంగునూరు మండలం నర్మెట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో దాత మాజీ ఎంపీటీసీ శనిగరం స్వాతి- బాబు దంపతులు విద్యార్థులకు రూ. 18 వేల విలువ గల ఫ్రీ ప్రైమరీ పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎనగందుల మనీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎస్ ఓ రామస్వామి, ఎంఈవో తగిరెడ్డి దేశరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం



**జనం పవర్, వనపర్తి, జూలై 31:** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. పోలీసు శాఖలో దాదాపు 35 సంవత్సరాల పాటు సేవలందించి వనపర్తి జిల్లా పెద్దమందడి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ గురువారం పదవీ విరమణ పొందుతున్న ఏఎస్సై ఆర్.రాంరెడ్డి దంపతులను గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ సన్మానించారు. ఏఎస్సై పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన జీపీఫ్, ఇన్స్యూరెన్స్, భద్రత సాంక్షన్ బిల్లులు అందజేశారు. రావాల్సిన బెనిఫిట్స్‌ను త్వరగా అందేలా చూడాలని సెక్షన్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ సమయంలో ప్రతి ఉద్యోగికి సంతోషం, బాధ రెండూ ఉంటాయన్నారు. పదవీ విరమణ తర్వాత ఒక కొత్త జీవితం మొదలవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక వ్యాపకం పెట్టుకోవడం ద్వారా నచ్చిన రంగంలో ముందుకు సాగాలని సూచించారు. పదవీ విరమణ తర్వాత ఖాళీగా ఉంటే నిరుత్సాహం ఏర్పడుతుందని, అలా కాకుండా సంతోషంగా కుటుంబంతో గడపాలన్నారు. ఏ రంగంలోనైనా కష్టపడి పని చేసినప్పుడే అందుకు తగిన గుర్తింపుతో పాటు ఉన్నత స్థానాలకు చేరుకోగలమన్నారు. పోలీస్ ఉద్యోగం ద్వారా ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం గర్వకారణమన్నారు. న్యాయం కోసం ఎదురు చూసే బాధితులకు అండగా నిలిచే అవకాశం పోలీసు ఉద్యోగం ద్వారా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ సునందన, కొత్తకోట సీఐ రాంబాబు, రిజర్ ఇన్‌స్పెక్టర్లు అప్పల నాయుడు, శ్రీనివాస్, పెద్దమందడి ఎస్సై శివకుమార్, వనపర్తి రూరల్ ఎస్సై జేలెందర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై రామేశ్వర్ రెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# హోటల్‌కు తాళం వేసిన అధికారులు

**జనం పవర్, సిద్దిపేట (దుబ్బాక), జూలై 31:** దుబ్బాకలో శ్రీకృష్ణ భవన్ ఉడిపి హోటల్‌కు మున్సిపల్ అధికారులు తాళం వేశారు. టిఫిన్ సాంబారులో పురుగు వచ్చిందని సమాచారం మేరకు మున్సిపల్ అధికారులు హోటల్ కి వెళ్లి పరిశీలించారు. హోటల్లో కుళ్లిపోయిన ఉల్లిపాయలు, వాసన పట్టిన ఉడికించిన ఆలూ కుర్మా ప్రత్యక్షమయ్యాయని తెలిపారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే ఉపేక్షించేది లేదన్నారు.

# వివాహానికి ఆర్థిక సహాయం

**జనం పవర్, వనపర్తి, జూలై 31:** వనపర్తి మండలంలోని కడుకుంట్ల గ్రామంలో ఓ నిరుపేద యువతి వివాహానికి ముదిరాజ్ సంఘం ఆర్థిక సాయం చేశారు. గ్రామానికి చెందిన నిరుపేద గొబ్బూరు మన్నెం చనిపోవడంతో, ఆయన కూతురు వివాహానికి సాయం చేసేందుకు ముదిరాజ్ సంఘం ముందుకొచ్చింది. గురువారం మన్నెం భార్యకు ముదిరాజ్ సంఘం 55 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, శ్రీనివాసులు, మనీష్, చంద్రయ్య, అబ్దుల్లా, బాలయ్య, మన్యం తదితరులు పాల్గొన్నారు.